

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 108 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 24 ఆగస్టు 2025 | వెల : 4/-

# తెలుగు సెంటిమెంట్ పండుతుందా?

- రైతులను ఆదుకునే పక్షానికే తాము ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతి ఇస్తామని బీఆర్ఎస్
- ఇండియా కూటమి అభ్యర్థి సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి, జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డికి మద్దతివ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- తెలుగువాడైన జస్టిస్ సుదర్శన రెడ్డిని గెలిపించుకోవడానికి తెలుగు రాష్ట్రాల ఎంపీలు అందరూ కలిసి రావాలని కూడా ఆయన కోరారు.
- గతంలో పీవీ నరసింహారావు ప్రధాని అయినప్పుడు ఆయన లోక్ సభకు ఎన్నిక అవ్వడానికి అప్పటి టీడీపీ అధినేత ఎన్టీ రామారావు మద్దతిచ్చిన విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తు చేస్తున్నారు.



హైదరాబాద్

మోకాలికి... బోడిగుండుకు ముడిపెట్టడం అంటే ఇదే. రెండు లక్షల టన్నుల యూరియా సరఫరా చేసి రైతులను ఆదుకునే పక్షానికే తాము ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతి ఇస్తామని బీఆర్ఎస్ చెప్పడం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఆమల్లోకి రావాలంటే కాంగ్రెస్ అధ్వర్యంలో ఇండియా కూటమి అభ్యర్థి సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి, జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డికి మద్దతివ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్నారు. తెలుగువాడైన జస్టిస్ సుదర్శన రెడ్డిని గెలిపించుకోవడానికి తెలుగు రాష్ట్రాల ఎంపీలు అందరూ కలిసి రావాలని కూడా ఆయన కోరారు. గతంలో పీవీ నరసింహారావు ప్రధాని అయినప్పుడు ఆయన లోక్ సభకు ఎన్నిక అవ్వడానికి అప్పటి టీడీపీ అధినేత ఎన్టీ రామారావు మద్దతిచ్చిన విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తు చేస్తున్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలో సెంటిమెంట్ రాజకీయాలు పనిచేసే అవకాశం తక్కువే. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు కూడా అనుకూలంగా లేవు. కాగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అప్పాయింట్‌మెంట్ ఇస్తే తాను కలిసి మద్దతు కోరతానని రేవంత్ రెడ్డి అంటే, కాంగ్రెస్ ఒక చిల్లరపార్టీ అని, రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన అభ్యర్థికి మద్దతిచ్చే ప్రసక్తి లేదని బీఆర్ఎస్ వర్కింగ్ అధ్యక్షుడు కేటీఆర్ తేల్చేశారు. మరో వైపు తాము బీఆర్ఎస్ మద్దతు కోరలేదని కేంద్ర మంత్రి, బీజేపీ నేత కిషన్ రెడ్డి చెప్పారు. బీఆర్ఎస్‌తో సంబంధాలు పెట్టుకోవడానికి బీజేపీ ఇష్టపడడం లేదన్నమాట. తెలంగాణలో సొంతంగా అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్న నేపథ్యంలో బీజేపీ ఉపరాష్ట్రపతి ఎన్నిక విషయంలో కేసీఆర్‌ను సంప్రదించలేదని ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. మరోవైపు జస్టిస్ సుదర్శనరెడ్డి.. టీడీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో తనకు సత్సంబధాలు ఉన్నట్టుగా మాట్లాడడం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. బీఆర్ఎస్ తెలంగాణకు చెందిన పార్టీ. ఆ రాష్ట్రానికే చెందిన ప్రముఖుడు ఉపరాష్ట్రపతి పదవికి పోటీ చేస్తున్నప్పుడు ఆయనకు మద్దతివ్వడం ఒక నైతిక బాధ్యత. జస్టిస్ సుదర్శనరెడ్డి పట్ల వీరికి వ్యతిరేకత కూడా ఉండదు కానీ ఆయన కాంగ్రెస్ కూటమి పక్షాన పోటీలో ఉండడం ఇబ్బంది అవుతుంది. ఎందుకంటే రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం తామే అన్నట్టుగా బీఆర్ఎస్ పోటీపడుతోంది. అలాంటి సమయంలో రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన అభ్యర్థికి మద్దతు ఇస్తే, కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు అయ్యాయన్న బీజేపీ - మిగతా3లో



## ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు

- పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు
- సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు
- స్పీకర్ నోటీసులతో ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఏం చేస్తారనే అంశంపై ఉత్కంఠ
- స్పీకర్ నోటీసులతో ఫిరాయింపు నేతలు తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరుతారా? లేక రాజీనామా చేస్తారా? అనేది తేలాల్సి ఉంది.


## స్థానిక ఎన్నికలపై కసరత్తు



- సీఎం రేవంత్‌రెడ్డితో పీసీసీ కోర్ కమిటీ భేటీ..
- బీసీ రిజర్వేషన్, స్థానిక ఎన్నికలపై చర్చ
- కోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబరు 30వ తేదీ లోపు ఎన్నికల నిర్వహణ పూర్తి చేయాలని పార్టీ రాష్ట్ర నాయకత్వం భావించింది.

హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పీసీసీ కోర్ కమిటీ సభ్యుల సమావేశం ముగిసింది. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో జరిగిన సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు పాల్గొని పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీపరంగా అనుసరించాల్సిన వ్యూహ ప్రతివ్యూహాలపై చర్చించారు. కోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబరు 30వ తేదీ లోపు ఎన్నికల - మిగతా3లో



## భారత్‌తో సమస్య ఉంటే..
### ట్రంప్‌కు జైశంకర్ స్పష్టం

- దేశ ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగానే తమ ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయి
- భారత్-అమెరికా మధ్యవాణిజ్య చర్చలు దఇంకా కొనసాగుతున్నాయి
- అయితే మన దేశానికంటూ కొన్ని ప్రయోజనాలున్నాయి
- మన రైతులు, చిన్నస్థాయి ఉత్పత్తిదారుల ప్రయోజాలను కాపాడేందుకే తమ ప్రాధాన్యత



## 2035 నాటికి భారత్‌కు సొంత అంతరిక్ష కేంద్రం

- అంతరిక్ష రంగంలో కొత్త పుంతలు తొక్కుతున్నది
- ప్రధాని మోదీ అందించిన దిశ, దార్శనికతల ఆధారంగా చంద్రయాన్-4 మిషన్ మనకు సాకారమయ్యింది
- వీనస్ ఆర్బిటర్ మిషన్‌కు కూడా చేరువయ్యాం
- ఇస్రో చైర్మన్ వీ నారాయణన్

## యూరియా కొరత అధిగమించేందుకు సర్కార్ చర్యలు!


- రాష్ట్రానికి రావాల్సిన యూరియా కోటా మొత్తాన్ని పూర్తిగా సరఫరా చేయండి
- ఆర్ఎఫ్సిఎల్ సీఈఓ తెలంగాణ ఎన్ఎఫ్సిఎల్ సేల్స్ మేనేజర్‌లతో మంత్రి తుమ్మల సమావేశం
- రాష్ట్రానికి సరఫరా ఆలస్యమవ్వడంతో రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు
- రైతుల పంటలపై ప్రతికూల ప్రభావం పడకముందే, రాష్ట్రానికి రావాల్సిన యూరియా సమయానికి అందేలా చర్యలు



హైదరాబాద్

ఆర్ఎఫ్సిఎల్ సీఈఓ అలోక్ సింగాల్ మరియు తెలంగాణ ఎన్ఎఫ్సిఎల్ సేల్స్ మేనేజర్, రాజేశ్ లతో సచివాలయంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రానికి ఆర్ఎఫ్సిఎల్ నుండి రావలసిన యూరియా కోటాలో ఇంకా 62,473 మెట్రిక్ టన్నులు అందలేదని ఆర్ఎఫ్సిఎల్ ఎండీ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రానికి సరఫరా ఆలస్యమవ్వడంతో రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారని మంత్రిగారు తెలిపారు. రైతుల పంటలపై ప్రతికూల ప్రభావం పడకముందే, రాష్ట్రానికి రావాల్సిన యూరియా సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రిగారు కోరారు. రాష్ట్రానికి రావాల్సిన యూరియా కోటా మొత్తాన్ని పూర్తిగా సరఫరా చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ముందుగా - మిగతా3లో

# భారత్‌తో సమస్య ఉంటే..
## ట్రంప్‌కు జైశంకర్ స్పష్టం



**న్యూఢిల్లీ:** రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తోందన్న ఏకైక కారణంతో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనపు సుంకాలు విధించడంపై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగానే తమ ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని ఆయన మరోమారు స్పష్టం చేశారు. భారత్‌తో ఏదైనా సమస్య ఉన్న పక్షంలో ఈ దేశపు ఉత్పత్తులను కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు జైశంకర్ స్పష్టం చేశారు. 'ఎకనమిక్ టైమ్స్' ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సులో ఎస్ జైశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రష్యా చమురు కొనుగోలు విషయంలో భారత్‌పై వెల్లువెత్తుతున్న విమర్శల అంశాన్ని ప్రస్తావించారు. భారత్-అమెరికా మధ్యవాణిజ్య చర్చలు ఇంకా కొనసాగుతున్నాయన్నారు. అయితే మన దేశానికంటూ కొన్ని ప్రయోజనాలున్నాయని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉన్నదన్నారు. మన రైతులు, చిన్నస్థాయి ఉత్పత్తిదారుల ప్రయోజాలను కాపాడేందుకే తమ ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, వ్యాపార అజెండాతో వ్యవహరిస్తున్న అమెరికా యంత్రాంగానికి మద్దతు పలుకుతూ, కొందరు తమపై నిందలు వేయడం హాస్యాస్పదమని జైశంకర్ పేర్కొన్నారు. నిజంగా మీకు(అమెరికాకు) భారత్‌తో సమస్య ఉంటే, ఈ దేశపు చమురును, శుద్ధి చేసిన ఉత్పత్తులను కొనుగోలు చేయకండి. వాటిని కొనాలంటూ మిమ్మల్ని ఎవరూ బలవంతం చేయడంలేదు. అవి మీకు నచ్చకపోతే కొనకండంటూ జైశంకర్ స్పష్టం చేశారు. అధ్యక్షుడు ట్రంప్ అదనపు సుంకాల గురించి పూర్తిగా ప్రకటించడానికి ముందే, తాము రష్యా చమురు అంశం గురించి అమెరికాతో తాము ఎలాంటి చర్చలు జరపలేమని జైశంకర్ అన్నారు.

**ట్రంప్ వ్యాఖ్యలను ఖండించిన విదేశాంగ మంత్రి**


భారత్ - పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించేందుకు తాము మధ్యవర్తిత్వం చేశామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తీవ్రంగా ఖండించారు. పాకిస్థాన్‌తో ద్వైపాక్షిక సంబంధాల్లో మూడో దేశం జోక్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని ఆయన స్పష్టంచేశారు. ఢిల్లీలో జరిగిన 'ఎకనామిక్ టైమ్స్ వరల్డ్ లీడర్స్ ఫోరమ్ 2025' సదస్సులో జైశంకర్ మాట్లాడుతూ.. ఈ ఏడాది మే నెలలో భారత్-పాక్ మధ్య నాలుగు రోజులపాటు నెలకొన్న ఉద్రిక్తతల సమయంలో అమెరికా జోక్యం చేసుకుని సయోధ్య కుదిర్చిందని ట్రంప్ పదేపదే చెబుతున్న మాటల్లో నిజం లేదని అన్నారు. 'పాకిస్థాన్‌తో మా సంబంధాల్లో మధ్యవర్తిత్వాన్ని మేం అంగీకరించబోమని 1970 నుంచి అంటే దాదాపు 50 ఏళ్లుగా దేశంలో ఒక జాతీయ ఏకాభిప్రాయం ఉంది' అని జైశంకర్ అన్నారు. భద్రత, ఆర్థిక సహకారం వంటి రంగాల్లో అమెరికా-పాకిస్థాన్ సంబంధాలు మళ్లీ బలపడుతున్న తరుణంలో జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇటీవలి కాలంలో పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ రెండుసార్లు అమెరికాలో పర్యటించారు. ఈ పర్యటనల్లో వాణిజ్యం, ఆర్థికాభివృద్ధి, క్రిప్టోకరెన్సీ నిబంధనల వంటి అంశాలపై చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో జైశంకర్ దేశ ప్రయోజనాల విషయంలో తమ ప్రభుత్వ వైఖరిని కూడా స్పష్టం చేశారు. 'రైతుల ప్రయోజనాలు, దేశ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి, మధ్యవర్తిత్వ వ్యతిరేకత వంటి అంశాల్లో ఈ ప్రభుత్వం చాలా నిక్కచ్చిగా ఉంది' అని ఎస్ జైశంకర్ అన్నారు. తమ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించే వారు ఆ విషయాన్ని భారత ప్రజలకు ధైర్యంగా చెప్పాలని సవాల్ విసిరారు. 'రైతుల ప్రయోజనాలను కాపాడటానికి మీరు సిద్ధంగా లేరని ప్రజలకు చెప్పండి. వ్యూహాత్మక స్వయంప్రతిపత్తికి మీరు విలువ ఇవ్వడంలేదని చెప్పండి. మేం మాత్రం వీటికి కట్టుబడి ఉంటాం. వాటిని కాపాడుకోవడానికి ఏం చేయాలో అది చేస్తాం' అని జైశంకర్ గట్టిగానే అన్నారు.

# చైనాకు మోడీ ప్రోగ్రామ్ ఫిక్స్



**న్యూఢిల్లీ :** ఆగస్టు 31న జరిగే షాంఘై సహకార సంస్థ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చైనాలో పర్యటించనున్నారు. ఈ పర్యటన ఇటీవలి కాలంలో, ముఖ్యంగా తూర్పు లడఖ్‌లో సరిహద్దు ఉద్రిక్తతల తరువాత, దెబ్బతిన్న భారతదేశం-చైనా సంబంధాలలో ఒక కీలక మలుపుగా భావిస్తున్నారు. రెండు రోజుల జపాన్ పర్యటన తర్వాత ప్రధాని మోదీ ఆగస్టు 31 నుండి సెప్టెంబర్ 1 వరకు చైనా నగరమైన టియాంజిన్‌లో పర్యటిస్తారని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకటించింది.ఏడు సంవత్సరాల తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ చైనాకు ఇది తొలి పర్యటన అవుతుంది. ప్రాంతీయ, ప్రపంచ గతిశీలత అభివృద్ధి చెందుతున్న సందర్భంలో ఈ పర్యటన ప్రాముఖ్యతను సంతరించుకుంది. భారతదేశం అమెరికా నుండి వాణిజ్య ఒత్తిడిని ఎదుర్కొంటున్న సమయంలో ప్రధాని మోదీ పర్యటన జరుగుతోంది. రష్యా చమురు భారత్ కొనుగోలును కొనసాగిస్తుండటంపై ఆందోళన వ్యక్తం చేస్తూ అమెరికా భారత దిగుమతులపై భారీ సుంకాలను విధించింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముఖ్యంగా అనేక భారతీయ వస్తువులపై సుంకాలను రెట్టింపు చేసి, వాటిని 50 శాతానికి పెంచారు.ఈ సవాళ్ల మధ్య, భారతదేశం వివిధ దేశాలతో కొత్త ఒప్పందాలను అనుసరించడం ద్వారా తన వాణిజ్య సంబంధాలను వైవిధ్యపరచడానికి చురుకుగా కృషి చేస్తోంది. ఆలూ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొనడం ఈ ప్రాంతంలో భారతదేశం దౌత్యపరమైన చేరిక, ఆర్థిక వ్యూహాన్ని మరింత ముందుకు తీసుకెళ్లగలదని భావిస్తున్నారు న్యూఢిల్లీలో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యితో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. ఈ సమావేశం గురించి వివరాలను పంచుకుంటూ, భారతదేశం-చైనా రెండూ తమ దౌత్య సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి స్థిరమైన పురోగతి సాధిస్తున్నాయని ప్రధాని మోదీ అన్నారు. "విదేశాంగ మంత్రి వాంగ్ యిని కలవడం ఆనందంగా ఉంది. గత సంవత్సరం కజాన్‌లో అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశం నుండి, భారతదేశం-చైనా సంబంధాలు ఒకరి ఆసక్తులు, సున్నితత్వాలను గౌరవించడం ద్వారా స్థిరమైన పురోగతిని సాధించాయి. ఆలూ శిఖరాగ్ర సమావేశం సందర్భంగా టియాంజిన్‌లో మా తదుపరి సమావేశం కోసం నేను ఎదురు చూస్తున్నాను. భారత్-చైనా మధ్య స్థిరమైన, ఊహించదగిన, నిర్మాణాత్మక సంబంధాలు ప్రాంతీయ, ప్రపంచ శాంతి, శ్రేయస్సుకు గణనీయంగా దోహదపడతాయి, "అని ఆయన సోషల్ మీడియా చీలో పోస్ట్ చేశారు.

# ధర్మస్థల హత్యలు అబద్ధమే



**బెంగళూరు :** పుణ్యక్షేత్రం ధర్మస్థలలో సామూహిక అత్యాచారాలు, హత్యలు జరిగాయంటూ సంచలన ఆరోపణలు చేసిన ఫిర్యాదుదారుడిని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అదుపులోకి తీసుకుంది. ఇప్పటివరకూ ఈ కేసులో బాధితుల పక్షాన మాట్లాడుతున్న వ్యక్తిని అరెస్ట్ చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అతడి ఆరోపణలన్నీ కల్పితమని, అవాస్తవమని తేలడంతో ఈ చర్య తీసుకున్నట్టు అధికారులు వెల్లడించారు.గత కొంతకాలంగా, తన ముఖం బయటపడకుండా ముసుగు ధరించి ఒక వ్యక్తి ధర్మస్థలలో ఘోరాలు జరిగాయంటూ ఆరోపణలు గుప్పిస్తున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అతడిని విచారణకు పిలిచింది. గంటల తరబడి సాగిన విచారణలో అతడు చెప్పిన విషయాలకు, వాస్తవాలకు పొంతన లేదని అధికారులు గుర్తించారు.తాను చేసిన ఆరోపణలకు సంబంధించి ఎలాంటి ఆధారాలు చూపించలేకపోవడంతో పాటు, చెప్పినవన్నీ కట్టుకథలని విచారణలో తేలింది. రెండు దశాబ్దాల కాలంలో ధర్మస్థల వ్యాప్తంగా బహుళ హత్యలు, అత్యాచారాలు మరియు ఖననాలు జరిగాయనే ఆరోపణలను ధర్మస్థల మంజునాథ స్వామి ఆలయ ధర్మాధికారి వీరేంద్ర హెగ్గడే తోసిపుచ్చారు. ఆయన ఆమి దర్యాప్తును కూడా స్వాగతించారు. చెప్పినట్టుగానే పదహారు ప్రదేశాలకు తీసుకెళ్ళి తవ్వకాలు కూడా జరిపించారు. భీమా తీసుకెళ్ళిన ప్రతీ చోటా ప్రత్యేక దర్యాప్తు బృందం చీఫ్ ప్రణబ్ మొహంతి నేతృత్వంలోని అధికారులు తనిఖీలు చేశారు. అయితే ఒక్క చోట తప్ప మరెక్కడా మృతదేహాలు దొరకలేదు. దాంతో పాటూ ఈ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. భీమా దెబ్బకే సిట్ అధికారులకు తల తిరిగింది. ఇప్పుడు అతనికి తోడు.. ధర్మస్థల అంశం తెరపైకి వచ్చిన తర్వాత తన కుమార్తె మిస్ అయిందంటూ వచ్చిన సుజాత కూడా ఇప్పుడు మాట మార్చింది.సుజాతా భట్ అనే మహిళ ఇటీవల దక్షిణ కన్నడ పోలీసులను ఆశ్రయించారు. 2003లో తన కుమార్తె అనన్య భట్ స్నేహితులతో కలిసి ధర్మస్థలకు వచ్చి కనిపించకుండా పోయిందని ఫిర్యాదు చేశారు. ఈ అంశంపై పోలీసులు దర్యాప్తు చేపట్టిన తరుణంలోనే, శుక్రవారం(ఆగస్టు 22) ఆమె తాను చెప్పిందంతా కట్టుకథేనని చెప్పింది. ఈ కట్టుకథ చెప్పడానికి గల కారణాన్ని కూడా సుజాత వివరించారు. "అనన్య భట్ పేరుతో తనకు కుమార్తె లేదు. ఆ ఫొటోలు కూడా సృష్టించినవే. ఈ కేసుతో సంబంధం ఉన్న ఇద్దరు ప్రముఖులు తనతో ఈ అబద్ధం చెప్పించారు" అని ఆమె వెల్లడించారు.ధర్మస్థలలో వందల మృతదేహాలను పూడ్చిపెట్టానని గతంలో భీమా అనే పారిశుద్ధ్య కార్మికుడు ఆరోపించాడు. ఇప్పటి వరకూ తానే ప్రత్యక్ష సాక్షి అంటూ వచ్చిన భీమా మాట మార్చారు. తనకు ఒకరు పుర్రె ఇచ్చి సిట్ అధికారులకు ఇవ్వమన్నారని, న్యాయస్థానంలో పిటిషన్ కూడా వారే వేయించారని చెప్పడంతో ఈ కేసు దర్యాప్తు అధికారులకు సవాలుగా మారింది. ఇప్పుడు సుజాతా భట్ యూటర్న్‌తో ఈ వ్యవహారం మరింత ఉత్కంఠ రేపుతోంది.దీంతో, తప్పుడు సమాచారం ఇచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించారన్న కారణంతో అతడిని అదుపులోకి తీసుకున్నట్టు సిట్ అధికారులు తెలిపారు. ఈ అరెస్ట్‌తో ధర్మస్థల కేసు అనూహ్య మలుపు తీసుకుంది.

## 2035 నాటికి భారత్‌కు సొంత అంతరిక్ష కేంద్రం



**న్యూఢిల్లీ:** భారతదేశం అంతరిక్ష రంగంలో కొత్త పుంతలు తొక్కుతున్నదని, 2035 నాటికి భారతదేశానికి సొంత అంతరిక్ష కేంద్రం, భారతీయ అంతరిక్ష స్టేషన్ ఏర్పాటవుతుందని ఇస్రో చైర్మన్ వీ నారాయణన్ పేర్కొన్నారు. ఆగస్ట్ 23 జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో నారాయణన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ 2040 నాటికి భారతదేశ అంతరిక్ష కార్యక్రమం ప్రపంచంలోని ఇతర అంతరిక్ష కార్యక్రమాలకు సమానంగా ఉంటుందని నారాయణన్ అన్నారు. ప్రధాని మోదీ అందించిన దిశ, దార్శనికతల ఆధారంగా చంద్రయాన్-4 మిషన్ మనకు సాకారమయ్యింది. వీనస్ ఆర్బిటర్ మిషన్‌కు కూడా చేరువయ్యాం. 2035 నాటికి మనకు అంతరిక్ష కేంద్రం ఏర్పాటు కానుంది. ప్రధాని నెక్ట్స్ జనరేషన్ లాంచర్ కు ఆమోదం తెలిపారని ఇస్రో చైర్మన్ వీ నారాయణన్ పేర్కొన్నారు.

## భారత్ కీలక నిర్ణయం..
## ఆగస్ట్ 25 నుంచి అమెరికాకు పోస్టల్ సేవలు నిలిపివేత



**న్యూఢిల్లీ:** భారత్ కీలక నిర్ణయం తీసుకున్నది. ట్రంప్ సుంకాల నేపథ్యంలో ఆగస్ట్ 25 నుంచి అమెరికాకు పోస్టల్ సేవలు నిలిపివేయనున్నది. ఈ మేరకు తపాలా శాఖ శనివారం ప్రకటించింది. అమెరికా సుంకాలకు సంబంధించిన మార్పులు ఈ నెల చివరి నుంచి అమలులోకి రానున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో ఆగస్టు 25 నుంచి ఆ దేశానికి పోస్టల్ కన్సైన్‌మెంట్‌లను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు పోస్టల్ డిపార్ట్‌మెంట్ శనివారం వెల్లడించింది. కాగా, అమెరికా విధించిన టారిఫ్ డ్యూటీ కలెక్షన్ ప్రక్రియపై ఇంకా స్పష్టత రాలేదు. దీంతో ఆగస్ట్ 25 తర్వాత అమెరికాకు పోస్టల్ పార్శిల్స్‌ను తీసుకెళ్లబోమని పలు విమానయాన సంస్థలు ప్రకటించాయి. ఈ నేపథ్యంలో దీనికి అనుగుణంగా ఆగస్ట్ 25 నుంచి వంద డాలర్ల వరకు విలువైన లేఖలు, పత్రాలు, బహుమతి వస్తువులు మినహా మిగతా అన్ని రకాల వస్తువుల బుకింగ్స్‌ను నిలిపివేస్తున్నట్లు పోస్టల్ డిపార్ట్‌మెంట్ తెలిపింది. మరోవైపు ఇప్పటికే పార్శిల్‌లను బుక్ చేసుకున్న, పంపలేని కస్టమర్లు రీఫండ్ క్లెయిమ్ చేసుకోవచ్చని పోస్టల్ డిపార్ట్‌మెంట్ వెల్లడించింది. 'కస్టమర్లకు కలిగిన అసౌకర్యానికి తపాలా శాఖ తీవ్రంగా చింతిస్తోంది, వీలైనంత త్వరగా అమెరికాకు పూర్తి సేవలను తిరిగి ప్రారంభించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం' అని అధికారిక ప్రకటనలో పేర్కొంది.

## కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇంట్లో ఈడీ రైడ్స్..
## నోట్ల కట్టలు.. నగల గుట్టలు



కర్ణాటకకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే కేసీ వీరేంద్రను ఈడీ(ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) శనివారం అరెస్ట్ చేసింది. అక్రమ ఆన్‌లైన్ బెట్టింగ్ రాకెట్ నిర్వహిస్తున్నారన్న ఆరోపణలపై గ్యాంగ్‌టక్‌లో ఆయన్ని అదుపులోకి తీసుకున్నట్లు ఈడీ వెల్లడించింది. వీరేంద్ర పలు అక్రమ బెట్టింగ్ వెబ్‌సైట్లు నడుపుతున్నట్లు ఈడీ గుర్తించింది. ఆయన సోదరుడు కేసీ తిప్పేస్వామి దుబాయ్‌లో మూడు సంస్థలు ద్వారా గేమింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తేలింది. గ్యాంగ్‌టాక్‌లో కాసినో స్థలాన్ని లీజుకు తీసుకునే ప్రయత్నంలో ఉన్న సమయంలో వీరేంద్రను అరెస్ట్ చేశారు. ఈ బెట్టింగ్ రాకెట్ కార్యకలాపాలు దుబాయ్ కేంద్రంగా సాగుతున్నట్లు ఈడీ ప్రాథమికంగా గుర్తించింది. ఈ అరెస్టు క్రమంలో ముందుగా దేశవ్యాప్తంగా వీరేంద్రకు సంబంధించిన 30 ప్రాంతాల్లో ఈడీ ఏకకాలంలో దాడులు జరిపింది. 22, 23(శుక్ర, శని) తేదీల్లో సిక్కిం, కర్ణాటక, రాజస్థాన్, మహారాష్ట్ర, గోవాతో సహా పలు రాష్ట్రాల్లో ఈ దాడులు జరిగాయి. గోవాలోని ఐదు ప్రముఖ కాసినోలపై కూడా దాడులు జరిగాయి. ఈ సోదాల్లో లెక్కల్లో చూపని భారీ మొత్తంలో నగదు, బంగారం బయటపడ్డాయి. ఈడీ సోదాల్లో గుట్టలు గుట్టలుగా నోట్ల కట్టలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. తనిఖీల్లో సుమారు రూ. 12 కోట్ల నగదు, రూ. 6 కోట్ల విలువైన గోల్డ్ ఆభరణాలు, 10 కిలోల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. పట్టుబడిన నగదులో దాదాపు కోటి రూపాయల విలువైన విదేశీ కరెన్సీని కూడా ఈడీ స్వాధీనం చేసుకుంది. నాలుగు ఖరీదైన వాహనాలను సీజ్ చేయడంతో పాటు వీరేంద్రకు చెందిన 17 బ్యాంకు ఖాతాలను ఈడీ అధికారులు స్తంభింపజేశారు. రెండు బ్యాంక్ లాకర్లను కూడా తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు ఈడీ పేర్కొంది.

## 'ఇప్పుడు రక్తం, క్రికెట్ కలిసి ప్రవహిస్తున్నాయా'..
## ప్రధాని మోదీకి సంజయ్ రౌత్ ఘాటు లేఖ

ఆసియా కప్ లో భాగంగా భారత్ పాకిస్థాన్ దేశాల మధ్య క్రికెట్ మ్యాచ్‌ల నిర్వహణకు కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ అనుమతి ఇవ్వడంపై శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ తీవ్రంగా స్పందించారు. పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడాలన్న నిర్ణయం దేశ ప్రజలకు బాధ కలిగించే అంశమని, ఇది అమానుష చర్య అని ఆయన అభివర్ణించారు. ఈ మేరకు శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి ఆయన ఒక లేఖ రాశారు. 'పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన భారతీయుల రక్తం ఇంకా ఆరనేలేదు. వారి కుటుంబాల కన్నీళ్లు ఇంకిపోనేలేదు. ఇలాంటి పరిస్థితుల్లో పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడటం మానవత్వం లేని చర్య' అని సంజయ్ రౌత్ తన లేఖలో పేర్కొన్నారు. పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడటం మన సైనికుల పరాక్రమాన్ని అవమానించడమే కాకుండా, కశ్మీర్ కోసం ప్రాణత్యాగం చేసిన శ్యామప్రసాద్ ముఖర్జీతో సహా ప్రతి అమరవీరుడిని అగౌరవపరచడమే అవుతుందని ఆయన విమర్శించారు. ప్రధాన మంత్రి, హోంమంత్రిత్వ శాఖ అనుమతి లేకుండా క్రీడా మంత్రిత్వ శాఖ ఇంత పెద్ద నిర్ణయం తీసుకోలేదని సంజయ్ రౌత్ తన లేఖలో పేర్కొన్నారు. దేశభక్తి కలిగిన పౌరుల మనోభావాలనే తాను ఈ లేఖలో వ్యక్తపరుస్తున్నానని తెలిపారు. భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌లు దుబాయ్‌లో జరుగుతున్నాయని, ఒకవేళ మహారాష్ట్రలో జరిగి ఉంటే బాలాసాహెబ్ ఠాక్రే శివసేన వాటిని అడ్డుకుని ఉండేదని అన్నారు. కేంద్రం హిందుత్వం, దేశభక్తి కంటే పాకిస్థాన్‌తో క్రికెట్‌కే ప్రాధాన్యం ఇస్తూ దేశ ప్రజల మనోభావాలను కాలరాస్తున్నదని మండిపడ్డారు. కేంద్రం నిర్ణయాన్ని శివసేన (యూబీటీ) తీవ్రంగా ఖండిస్తోందని రౌత్ స్పష్టం చేశారు.

# తెలుగు సెంటిమెంట్ పండుతుందా?

-మొదటిపేజీ తరువాయి

ఆరోపణలకు బలం చేకూర్చినట్లవుతుందన్నది వారి భయం కావచ్చు. అలాగని బీజేపీ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు మద్దతిస్తే బీజేపీ, బీఆర్‌ఎస్‌లు కలిసిపోయాయన్న కాంగ్రెస్ ప్రచారానికి బలం చేకూరినట్టు అవుతుంది. ఈ నేపథ్యంలో బీఆర్‌ఎస్‌కు ఉన్న నాలుగు ఓట్లు ఎవరికి పడతాయన్నది ఆసక్తికరంగా మారింది. తటస్థంగా ఉండే అవకాశం ఉంది. పీవీ నరసింహారావు నంద్యాల నుంచి లోక్‌సభకు పోటీ చేసినప్పుడు టీడీపీ ఆయనకు మద్దతిచ్చిన మాట వాస్తవమే కానీ.. తరువాతి కాలంలో పీవీ తన ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకు టీడీపీని చీల్చి ఏడుగురు ఎంపీలను కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. పైగా... పీవీ ప్రధానిగా ఉండగా.. ఆ తరువాత కూడా కాంగ్రెస్ పార్టీ ఆయనకు తగిన గౌరవం ఇవ్వలేదన్న విషయాన్ని బీజేపీ, బీఆర్‌ఎస్‌లు ఇప్పుడు ఎత్తి చూపుతున్నాయి. పీవీ మరణాంతరం ఆయన భౌతిక కాయాన్ని ఏఐసీసీ ఆఫీస్ ఆవరణలోకి అనుమతించలేదని ఆ పార్టీలు వ్యాఖ్యానిస్తున్నాయి. వీటికి కాంగ్రెస్ సమాధానం ఇచ్చే పరిస్థితి లేదు. ఇంకో విషయం. ప్రముఖ నేత నీలం సంజీవరెడ్డి తొలిసారి కాంగ్రెస్ అధికారిక అభ్యర్థిగా రాష్ట్రపతి పదవికి పోటీ చేసినప్పుడు ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ పార్టీ నిర్ణయాన్ని కాదని స్వతంత్ర అభ్యర్థి వీవీ గిరికి మద్దతిచ్చారు. అప్పట్లో ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ నీలం సంజీవరెడ్డికి కాకుండా వీవీ గిరికి మద్దతిచ్చింది. ఆ సమయంలో కాసు బ్రహ్మానందరెడ్డి సీఎంగా ఉన్నారు. అప్పుడు కూడా తెలుగు సెంటిమెంట్ పట్టించుకోలేదన్నమాట. నీలం సంజీవరెడ్డి రెండోసారి జనతా పార్టీ అభ్యర్థిగా ఏకగ్రీవంగా రాష్ట్రపతి పదవికి ఎన్నికయ్యారు. తెలుగువాడైన వెంకయ్యనాయుడు ఉప రాష్ట్రపతి పదవికి పోటీ చేసినప్పుడు తెలంగాణ కాంగ్రెస్ సపోర్టు చేసిందా? అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. అప్పట్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ గోపాలకృష్ణ గాంధీని బలపరిచింది.

ఇక ఏపీ విషయాన్ని చూస్తే రెండు సభలలో కలిపి తెలుగుదేశం కు 17 మంది ఎంపీల బలం ఉంది. జనసేనకు ఇద్దరు ఎంపీలు ఉన్నారు. బీజేపీకి ఆరుగురు సభ్యులు ఉన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్‌కు 11 మంది ఎంపీలున్నారు. తమకు మద్దతివ్వాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాద్ సింగ్ వైసీపీ అధ్యక్షుడు జగన్ ను కోరారు. రాజ్యాంగ పదవులకు ఎన్నిక జరిగినప్పుడు అనుసరించడానికి జగన్ ఒక పద్ధతి పెట్టుకున్నారు. ఆ ప్రకారమే ఎన్డీయేకు మద్దతిస్తున్నట్లు శాసనమండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ తెలిపారు. ఇక టీడీపీ, జనసేనలు ఎన్డీయేలోనే ఉన్నందున అవి సుదర్శనరెడ్డికి ఓటు వేసే పరిస్థితి లేదు. చంద్రబాబుకు, రేవంత్ రెడ్డి కు మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నప్పటికీ రాజకీయంగా ఉప రాష్ట్రపతి ఎన్నికలో కాంగ్రెస్ కూటమికి టీడీపీ మద్దతు ఇవ్వలేదు. కాకపోతే జస్టిస్ సుదర్శనరెడ్డి తనకు చంద్రబాబుతో ఉన్న సంబంధాల గురించి వ్యాఖ్యానించిన



తీరు ఆసక్తికరంగా ఉంది. చంద్రబాబుతో ప్రత్యేక అనుబంధం ఉందని కాని, సంబంధం లేదని కానీ చెప్పలేనని ఆయన అంటున్నారు. 1995లో ఎన్టీఆర్, చంద్రబాబుల మధ్య జరిగిన న్యాయ పోరాటానికి సంబంధించి తీర్పు ఇచ్చిన బెంచ్‌లో తాను కూడా సభ్యుడనని ఆయన వెల్లడించారు. చంద్రబాబు మంచి, చెడు బేరీజు వేసుకోవచ్చని, సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ఆయన సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నానని ఆయన అన్నారు. సుదర్శనరెడ్డి వ్యూహాత్మకంగా మాట్లాడినా చంద్రబాబు ఇప్పటికిప్పుడు ఎన్డీయేను కాదనే పరిస్థితి లేదు. కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి ఒక ప్రకటన చేస్తూ సుదర్శనరెడ్డికి మద్దతు ఇచ్చి తన కృతజ్ఞత తెలుపుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ చంద్రబాబుపై ఆశలు పెంచుకుంటున్నట్లుగా ఉంది. బీహారు శాసనసభ ఎన్నికలలో బీజేపీ కూటమి ఓడిపోతే, కేంద్రంలో మోడీ ప్రభుత్వం పడిపోయే అవకాశం ఉందని, చంద్రబాబు ఎన్డీయే నుంచి బయటకు వస్తారని కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు అల్కా లాంబా జోస్యం చెప్పారు. భవిష్యత్తులో ఏమి జరుగుతుందో చెప్పలేం కాని చంద్రబాబుతో కాంగ్రెస్‌కు ఉన్న రహస్య సంబంధాలను ఆమె తెలియచేసినట్లుగా ఉంది. రేవంత్ రెడ్డి ద్వారా రాహుల్ గాంధీతో చంద్రబాబు హాట్ లైన్ పెట్టుకున్నారని ఇప్పటికే మాజీ సీఎం జగన్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. తెలంగాణ వరకు చూస్తే లోక్ సభలో కాంగ్రెస్‌కు ఎనిమిది, రాజ్యసభలో ముగ్గురు సభ్యులు ఉన్నారు. బీజేపీకి 8 మంది లోక్‌సభ సభ్యులు ఉన్నారు. ఎంఐఎంకు ఒకటి, బీఆర్‌ఎస్‌కు నాలుగు రాజ్యసభ స్థానాలూ ఉన్నాయి. ఈ రకంగా చూస్తే సుదర్శనరెడ్డికి కేవలం ఈ 12 మంది మద్దతు మాత్రమే లభించే పరిస్థితి ఉంది. కాగా తెలుగు సెంటిమెంట్‌ను రేవంత్ రెడ్డి వాడితే, బీజేపీ కూటమి తమిళ సెంటిమెంట్ వాడే అవకాశం ఉంటుంది. అక్కడ మెజార్టీ స్థానాలు డీఎంకే పార్టీకి ఉన్నాయి. కాంగ్రెస్, డీఎంకేలు ఒకే కూటమిలో ఉన్నాయి. అక్కడ బీజేపీ పక్షాన ఒక్క ఎంపీ కూడా లేరు. అన్నాడీఎంకేకు మాత్రం ముగ్గురు రాజ్యసభ సభ్యులు ఉన్నారు. మిగిలిన వారు డీఎంకే, కాంగ్రెస్ కూటమికి చెందినవారే. అయినప్పటికీ తమిళనాడుకు చెందిన బీజేపీ నేతను ఉప రాష్ట్రపతి పదవికి పోటీలో దించారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బీజేపీ ఈ ఎంపిక చేసి ఉండవచ్చు. పోటీచేస్తున్న రాధాకృష్ణన్ తన సొంత రాష్ట్రమైన తమిళనాడులో, సుదర్శనరెడ్డి తెలుగు రాష్ట్రాల నుంచి మెజార్టీ మద్దతు పొందలేరన్నమాట. కాగా బీసీ రిజర్వేషన్ల అంశాన్ని పదే,పదే ప్రస్తావిస్తున్న కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి రెడ్డి అగ్రవర్ణాలకు చెందిన ప్రముఖుడిని అభ్యర్థిగా ఎలా పెడతారని బీజేపీ, బీఆర్‌ఎస్‌లు ప్రశ్నిస్తున్నాయి. సుదర్శనరెడ్డి గెలిస్తే బీసీ రిజర్వేషన్లకు కేంద్రంలో ఆమోదం తెలిపే అవకాశం ఉంటుందని రేవంత్ రెడ్డి అంటున్నారు. ఇది కూడా మోకాలికి, బోడు గుండుకు ముడిపెట్టడమే. కాగా ఎన్డీయే అభ్యర్థి రాధాకృష్ణన్ బీసీ వర్గానికి చెందినవారని బీజేపీ ప్రచారం చేస్తోంది. అందువల్ల కాంగ్రెస్ బీసీ కార్డు ఈ సందర్భంగా పనిచేసే అవకాశం ఉండదు. మొత్తం మీద జస్టిస్ సుదర్శనరెడ్డిని ఎంపిక చేయడం ద్వారా కాంగ్రెస్ లో రేవంత్ రెడ్డి తన పరపతి పెంచుకునే అవకాశం ఉంది. అంతకు తప్ప ఆయన ప్రయోగించిన తెలుగు సెంటిమెంట్ కాని, బిసి రిజర్వేషన్ ల వాదన కాని ఫలించే పరిస్థితి కనిపించడం లేదు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు..

**హైదరాబాద్:** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ తాజాగా నోటీసులు ఇచ్చారు. పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలలో నిన్న ఐదుగురికి నోటీసులు పంపించారు. నేడు మరో ఐదుగురికి నోటీసులు ఇవ్వనున్నట్టు సమాచారం. కాగా, సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. కాగా, న్యాయ నిపుణులతో చర్చించిన తర్వాత నోటీసులు ఇచ్చినట్టు తెలుస్తోంది. స్పీకర్ నోటీసులతో ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఏం చేస్తారనే అంశంపై ఉత్కంఠ నెలకొంది. దీంతో, తెలంగాణ రాజకీయాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. అయితే, స్పీకర్ నోటీసులతో ఫిరాయింపు నేతలు తిరిగి బీఆర్‌ఎస్ గూటికి చేరుతారా? లేక రాజీనామా చేస్తారా? అనేది తేలాల్సి ఉంది. ఇక, బీఆర్‌ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరారంటూ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి స్పీకర్ నోటీసులు జారీ చేశారు. బీఆర్‌ఎస్ పార్టీ ఇచ్చిన ఫిర్యాదులపై వెంటనే వివరణ ఇవ్వాలని ఆ నోటీసులలో పేర్కొన్నారు. అదేవిధంగా మరో నలుగురు ఎమ్మెల్యేలకు కూడా స్పీకర్ నుంచి నోటీసులు అందినట్లుగా సమాచారం. అయితే, స్పీకర్ ప్రసాద్ కుమార్ నోటీసులపై ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. తనకు వచ్చిన నోటీసులకు త్వరలోనే సమాధానమిస్తానని అన్నారు. తాను అసలు పార్టీ మారలేదని.. కాంగ్రెస్ పార్టీలోకి



వెళ్లలేదని స్పష్టం చేశారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశానని చెప్పుకొచ్చారు. ఇప్పటికీ బీఆర్‌ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నానని ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. మరోవైపు.. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు ఇంకా స్పీకర్ నోటీసులు అందలేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగి జగిత్యాల ఎమ్మెల్యేగా గెలుపొందిన సంజయ్. ఆ తర్వాత కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్. అయితే, కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వం తీసుకోకపోవడంతో ఎమ్మెల్యేకి నోటీసులపై ఉత్కంఠ నెలకొంది. ఇప్పటివరకూ బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేయని సంజయ్. దీంతో, సంజయ్‌కు నోటీసులు ఇస్తారా? లేదా? అని స్థానికంగా చర్చ నడుస్తోంది.

# సర్కారీ ఆఫీసుల్లో.. సోలార్ వెలుగులు

**మెదక్ :** ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సౌరశక్తి వినియోగాన్ని ప్రోత్స హించడంతో పాటు కరెంట్ బిల్లుల భారం తగ్గించుకోవాలని భావిస్తోంది. ఆదిశగా చర్యలు తీసుకోవాలంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇటీవల జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ క్రమంలో దృష్టి సారించిన యంత్రాంగం సంగారెడ్డి జిల్లాలోని ఆయా ప్రభుత్వ భవనాలు, వాటికి వినియోగిస్తున్న విద్యుత్ కనెక్షన్ల వివరాల సేకరణలో నిమగ్నమైంది. ఈ నెల 29లోగా పూర్తిస్థాయి సమాచారం సేకరించి కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదించాలని ఆదేశించినప్పటికీ భారీ వర్షాల నేపథ్యంలో ఆలస్యమైంది. తదుపరి ఆదేశాలకు అనుగుణంగా ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టనున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ వినియోగం రోజురోజుకు పెరుగుతుంది. దీంతో బిల్లులు భారీగా వస్తున్నాయి. సరిపడా నిధు లు లేని కారణంగా పలు శాఖలు కరెంట్ బిల్లులు సైతం చెల్లించలేని పరిస్థితి. రూ.కోట్ల లో బకాయిలు పేరుకుపోతున్నాయి. ఇది ప్రభుత్వానికి తీవ్ర భారమవుతోంది. దీనిపై దృష్టి సారించిన సర్కారు జిల్లాలోని ఆసుపత్రులు, అంగన్వాడీలు, పాఠశాలలు, పంచా యతీ, ఇతర కార్యాలయాల భవనాలపై సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ ప్లాంట్లను టీజీ రెడ్కో ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా యం త్రాంగం ప్రభుత్వ కార్యాలయాల భవనాల గుర్తింపునకు కసరత్తు చేపట్టింది. ఇటీవల అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ భవనాల వివరాలు అందించాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో కార్య దర్శులు వివరాలు సేకరిస్తుండగా , మున్సిపల్ పరిధిలో వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నారు. భవనంపై కప్పు విస్తీర్ణం, విద్యుత్ కనెక్షన్ కేటగిరీ, నెల వారీగా



వినియోగం వంటి సమాచారం సేకరిస్తున్నారు. విద్యుత్ వినియోగం తక్కువగా ఉండే చోట ఎల్టీ, ఎక్కువగా ఉన్న భవన సముదాయాలపై హెచ్టీ సర్వీసులతో కూడిన ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నారు. కలెక్టరేట్, జిల్లా ఆసుపత్రి వంటి విశాల భవనా లపై 100 కిలోవాట్లకు పైబడి సామర్థ్యంతో కూడిన ప్యానెళ్లు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. క్షేత్రస్థాయి సమాచారం ఆధా రంగా ప్రతిపాదలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపుతారు. బడ్జెట్ కేటాయింపులకు అనుగుణంగా ఏర్పాటు చేయనున్నారు. తద్వారా విద్యుత్ ఆదాతో పాటు, పర్యావరణ పరిరక్షణకు ప్రయోజకనకరంగా ఉం టుందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది.

## స్థానిక ఎన్నికలపై కసరత్తు

-మొదటిపేజీ తరువాయి

నిర్వహణ పూర్తి చేయాలని పార్టీ రాష్ట్ర నాయకత్వం భావించింది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు ఎలా అనే అంశంపై సమావేశంలో చర్చించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ పార్టీ.. ఏ విధంగా ముందుకు వెళ్లాలనే అంశంపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. ముగ్గురు మంత్రులకు ఆ నియోజకవర్గ ఉప ఎన్నిక వ్యవహారాన్నీ అప్పగించినందున పార్టీ పరంగా బలోపేతమయ్యేందుకు ముమ్మరంగా కసరత్తు కొనసాగుతున్నట్లు సభ్యుల దృష్టికి పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తీసుకొచ్చారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఉన్న ఫిర్యాదులను స్పీకర్ పరిశీలించారు. ఇప్పటికే ఐదుగురు ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చిన స్పీకర్ మిగిలిన వాళ్లకు కూడా ఒకటి రెండు రోజులు ఇచ్చే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో పార్టీ ఫిరాయింపుల ఎమ్మెల్యేలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా ముందుకు వెళ్లాలి అన్న అంశంపై చర్చించినట్లు సమాచారం.

## యూరియా కొరత అధిగమించేందుకు సర్కార్ చర్యలు..!

-మొదటిపేజీ తరువాయి

కనీసం 50 శాతం యూరియాను ఈ వారంలోనే ఆర్‌ఎఫ్సిఎల్ నుండి గాని, ఎన్ఎఫ్సిఎల్ నుండి గాని రాష్ట్రానికి పంపేలా చూడాలని ఆయన సూచించారు. రైతులకు అసౌకర్యం కలగకుండా ఎరువుల పంపిణీ తక్షణమే జరగాలని మంత్రి స్పష్టం చేశారు. దీనికి స్పందించిన ఆర్‌ఎఫ్సిఎల్ ఎండి, రాష్ట్రానికి కావలసిన యూరియాను త్వరలోనే సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. రైతుల అవసరాలను తీర్చడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ప్రస్తుతం 42 వేల మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందని, ఈ రోజు మరో 6543 మెట్రిక్ టన్నుల యూరియా రానుందని మంత్రి తెలిపారు. అలాగే ఈ నెల చివరి వరకు వివిధ తేదీలలో మరో 37,877 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చే అవకాశం ఉందని మంత్రి అన్నారు. యూరియా సరఫరా కోసం ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.

## కవిత దారెటు...

**హైదరాబాద్ :** కీయాలు ఒకే విధంగా ఉండవు. ఒకే విధంగా ఉంటే వాటిని రాజకీయాలు వారు. సరిగ్గా ఇదే సమయానికి ఏడాది క్రితం కల్వకుంట్ల కవిత, కల్వకుంట్ల తారకరామారావు ఒక మాటగా, ఒక గొంతుకగా ఉండేవారు. కల్వకుంట్ల కవితను ఢిల్లీలో జైల్లో నుంచి బయటకు తీసుకురావడానికి కల్వకుంట్ల తారకరామారావు విశ్వ ప్రయత్నాలు చేశారు. రోజుల తరబడి హస్తినలో తిష్ట వేశారు. చివరికి కల్వకుంట్ల కవితను బయటికి తీసుకొచ్చారు. జైలు నుంచి బయటికి రాగానే కవిత తన సోదరుడికి రాఖీ కట్టారు. తమ ఇద్దరి మధ్య అనుబంధాన్ని చాటుకున్నారు. ఏమైందో తెలియదు.. ఏం జరిగిందో తెలియదు.. ఇద్దరి మధ్య విభేదాలు పెరిగిపోయాయి. అవి ఊహించని స్థాయికి చేరుకున్నాయి. వాస్తవానికి ఇటువంటి మనస్పర్ధలు గతంలో ఎన్నడు కూడా వారిద్దరి మధ్య రాలేదు. వచ్చే అవకాశాన్ని కూడా వారి తండ్రి కల్పించలేదు. కానీ ఇప్పుడు ఇద్దరి మధ్య అగాధం మరింత పెరిగిపోయింది. అది పూడ్చలేని స్థాయికి చేరుకుంది. కల్వకుంట్ల కవితకు ఒకప్పుడు గులాబీ పార్టీ అనుకూల మీడియా విపరీతమైన ప్రాధాన్యమిచ్చేది. బీభత్సమైన స్పేస్ కల్పించేది. అప్పట్లో కేంద్ర దర్యాప్తు బృందం కవితను అరెస్ట్ చేసినప్పుడు గులాబీ మీడియా పతాక స్థాయి శీర్షికలతో వార్తలను ప్రచురించింది.. ప్రసారం కూడా చేసింది. అక్కడి దాకా ఎందుకు జైలు నుంచి విడుదలైన తర్వాత కూడా కవితకు గులాబీ మీడియా విపరీతమైన స్పేస్ ఇచ్చింది. ఎప్పుడైతే తన రాజకీయ అడుగులకు కవిత అడ్డు తగులుతున్నారు అనుకున్నారో.. అప్పటినుంచి ఆమె పాత్ర నామ మాత్రమైపోయింది. ఆమెతో తండ్రి కూడా మాట్లాడటం లేదని తెలుస్తోంది. మరోవైపు గులాబీ మీడియా కూడా కవిత వార్తలకు ప్రయారిటీ ఇవ్వడం లేదు. ఇటీవల కవిత మీద ఓ నాయకుడు చేసిన అనుచిత వ్యాఖ్యలపై గులాబీ పార్టీ నాయకులు స్పందించలేదు. చివరికి జాగృతి కార్యకర్తలే రంగంలోకి దిగి బీభత్సం సృష్టించారు. ఇంత జరిగినప్పటికీ గులాబీ మీడియా సింగిల్ కాలం వార్తను కూడా ఆమె కోణంలో ప్రచురించలేదు. ప్రసారం చేయలేదు. కవిత ప్రస్తుతం రాజకీయంగా ఇబ్బందికరమైన వాతావరణాన్ని ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆమె కంటూ సొంత మీడియా ఉండాలని.. ఆమె వాదనను, ఆమె వార్తలను సమాజానికి చేరవేయాలంటే ఒక వ్యవస్థ ఉండాలని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.." గులాబీ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు బలమైన సోషల్ మీడియాను ఏర్పాటు చేసుకున్నారు. మీడియా పరంగా కూడా ఆయనకు సపోర్ట్ ఉంది. ఆయన రాజకీయంగా ఎదగడానికి ఎంతో కొంత స్కోప్ ఉంది. అలాంటప్పుడు కవిత కూడా అటువంటి సోషల్ మీడియాను, మీడియాను ఏర్పరచుకోవాలి. అప్పుడే ఆమె కంటూ ప్రజల్లో మరింత గుర్తింపు లభిస్తుంది. ఇలానే ఆమె గనుక తన శైలి కొనసాగిస్తే ఇబ్బంది పడకతప్పదు. ఎందుకంటే సొంత మీడియా ఉంటేనే రాజకీయాలలో రాణించగలుగుతారు. లేకుంటే ఇబ్బంది పడక తప్పదని" రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అమెరికా నుంచి వచ్చిన తర్వాత తనకంటూ సొంత మీడియాను ఏర్పాటు చేసుకునే దిశగా కవిత అడుగులు వేయాలని వారు గుర్తు చేస్తున్నారు.

## కార్మికుల సంఘం నుంచి కవిత ఔట్...

**అదిలాబాద్ :** రాజకీయాలలో వ్యక్తిగత అవసరాలు మాత్రమే ఉంటాయి. వ్యక్తిగత అవసరాల కోసం నాయకులు ఏమైనా చేస్తారు. ఎంతకైనా తెగిస్తారు. చివరికి తమ ప్రయోజనాల కోసం కుటుంబ సభ్యులను దూరం చేసుకోవడానికి, దూరం పెట్టడానికి వెనుకాడరు. ఇప్పుడు ఇక సోషల్ మీడియా అందుబాటులోకి వచ్చింది కాబట్టి విష ప్రచారానికి.. అడ్డగోలు వ్యక్తీకరణలలో ఏమాత్రం తగ్గరు. పై ఉపోద్ఘాతం మాదిరిగానే ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో పరిస్థితి కనిపిస్తోంది. కొంతకాలంగా జాగృతి అధినేత్రి కల్వకుంట్ల కవితకు, ఆమె సోదరుడు భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారకరామారావు మధ్య విభేదాలు ఏర్పడినట్టు వార్తలు వస్తున్నాయి. ఇటీవల రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని రాఖీ కట్టడానికి తాను వస్తానని సందేశం పంపినప్పటికీ.. కవితకు అవుట్ ఆఫ్ స్టేషన్ అని కేటీఆర్ రిప్లై ఇచ్చినట్టు మీడియాలో వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలను అటు జాగృతి అధినేత్రి.. ఇటు గులాబీ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఖండించలేదు. పైగా జాగృతి అధినేత్రి కుమారుడు ఉన్నత చదువుల కోసం అమెరికా వెళుతున్నప్పుడు టాటా కెసిఆర్ ఆశీర్వాదం తీసుకోవడానికి ఎరవల్లి వ్యవసాయ క్షేత్రానికి వెళ్ళాడు. ఆ సమయంలో జాగృతి అధినేత్రి కూడా ఉన్నారు. పడక గదిలో ఉన్న కేసీఆర్ వద్దకు ఆయన సతీమణి శోభమ్మ కవిత కుమారుడిని తీసుకెళ్లారు. కవితను చూసి కూడా పడకగది నుంచి గులాబీ దళపతి బయటికి రాలేదని తెలుస్తోంది. కవిత ఎర్రవల్లి క్షేత్రానికి వెళ్ళినప్పుడు కేటీఆర్, హరీష్ రావు కూడా అక్కడికి చేరుకున్నారని సమాచారం. ఈ పరంపర ఇలా కొనసాగుతుండగానే.. జాగృతి అధినేత్రి అమెరికాలో ఉండగానే.. గులాబీ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఆమెకు కోలుకోలేని షాక్ ఇచ్చారు. నల్ల బంగారం విస్తారంగా ఉన్న ప్రాంతాలలో గులాబీ పార్టీ ఆధ్వర్యంలో కొనసాగే కార్మిక సంఘానికి గౌరవ అధ్యక్షుడిగా కొప్పుల ఈశ్వర్ ను నియమించారు. ఇటీవలే గులాబీ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఈ నిర్ణయాన్ని ప్రకటించగా.. బుధవారం దానిని అమలులోకి తెచ్చారు. వాస్తవానికి కొప్పుల ఈశ్వర్ నియామకాన్ని జాగృతి అధినేత్రి స్వాగతించారు. అక్కడితోనే కవిత ఆగలేదు నల్లగనుల్లో కార్మికుల పక్షాన పోరాడుతున్న వివిధ సంఘాల నాయకులతో ఆమె భేటీ అయ్యారు. ఒకవేళ కొప్పుల ఈశ్వర్ నియామకం అధికారికంగా పూర్తయితే.. తను కూడా గనులు విస్తరించిన ప్రాంతంలో కీలకపాత్ర పోషించాలని కవిత అనుకున్నట్టు తెలుస్తోంది. కవితతో రియాజ్ లాంటి సీనియర్ కార్మిక సంఘం నాయకులు ఉండడం పై వాదనలకు బలం చేకూర్చుతోందిప్రస్తుతం జాగృతి అధినేత్రి అమెరికాలో ఉన్న నేపథ్యంలో.. ఇక్కడ జరుగుతున్న పరిణామాలను జాగ్రత్తగా పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది. అక్కడి నుంచి తిరిగి వచ్చిన తర్వాత తన కార్యాచరణను కల్వకుంట్ల కవిత ప్రారంభిస్తారని సమాచారం. ఇప్పటికే జాగృతి ఆధ్వర్యంలో కల్వకుంట్ల కవిత అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తన తండ్రికి కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని ఆమె తీవ్రంగా తప్పు పట్టారు. ధర్నా చౌక్ లో నిరసన కూడా చేపట్టారు.

# వినాయక నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

**మండపాల వద్ద విద్యుత్ తో జాగ్రత్త వహించాలి..**
**నిమజ్జన సమయంలో డిజె సౌండ్ పెట్టవద్దు..**
**మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి..**



**కొల్చారం,ఆగస్టు23(సూర్యరేఖ)** వినాయక నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని నిమజ్జన సమయంలో డిజె సౌండ్స్ పెట్టవద్దని మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక కొల్చారం పోలీస్ స్టేషన్లో ఎస్సై మహమ్మద్ మోహినుద్దీన్ శాంతి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వినాయక నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని,తొమ్మిది రోజులపాటు మండపాల వద్ద మండపాల నిర్వాహకులు పగటి సమయంలో ఒకరు రాత్రి సమయంలో ఇద్దరు కాపలా ఉండాలని సూచించారు. మండపాల వద్ద విద్యుత్ తో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. నిమజ్జన సమయంలో ఎలాంటి డీజేలకు అనుమతులు లేవని,ఎవరైనా డీజే సౌండ్స్ పెట్టినట్లయితే డీజే యజమానితోపాటు వినాయక మండపం నిర్వాహకులపై కేసునమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. వీలైతే మండపాల వద్ద సీసీ కెమె రాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపాల వద్ద పూజ సమయంలో మాత్రమే మోతాదులో స్పీకర్లను పెట్టుకోవాలని ఎక్కువ సౌండ్ పెట్టవద్దని ఇతరులకు ఇబ్బందులు కలిగిం చవద్దని సూచించారు. వినాయక మండపాలు ఏర్పాటు చేసేవారు,పోలీస్ శాఖ అనుమతులు తీసు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అహ్మద్ మోహినుద్దీన్,హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, లక్ష్మణ్,సిబ్బంది మహేష్, అశోక్, ఆంజ నేయులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు పాశం శ్రీనివాస్‌రెడ్డి, వినాయక మండపాల నిర్వాహకులు క్రాంతికిరణ్ గౌడ్ సజయ్ గౌడ్, గుండు నాని,నరేష్ గౌడ్,డొంకన మల్లేశం పిట్ల క్రాంతి ఉసికె లడ్డు మై నార్టీ సోదరులు ఖదీర్, మున్ను,సోహెల్, తదితరు లు పాల్గొన్నారు.

# బీసీ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డులు



**మంచిర్యాల,ఆగస్టు 23(సూర్యరేఖ)** బిసి డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో తపాలా డబ్బాలో పోస్ట్ కార్డులు వేశారు. శనివారం మంచిర్యాల పట్టణంలోని రైల్వే స్టేషన్ దగ్గరలోని ప్రధాన తపాలా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ..ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి జిల్లాలో జరిగిన బీసీ డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచి వాటిని ఏబిసిడి గ్రూపులుగా వర్గీకరిస్తామని, మొదటి అసెంబ్లీ సెషన్ లోనే చట్టబద్ధతతో కూడిన మహాత్మా జ్యోతిబాపూలే పేరుతో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేస్తామని,ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్ మెయింటెనెన్స్ కాంట్రాక్ట్స్ లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని,ఐదేళ్లలో బీసీ సంక్షేమానికి లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని,ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని,జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెడతామని,అన్ని జిల్లా కేంద్రాల్లో రూ.50 కోట్లతో ప్రొఫెసర్ జయశంకర్ పేరుతో బిసి భవనాలు నిర్మిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 20 నెలలు అవుతున్న ఏ ఒక్క హామీని అమలు చేసిన దాఖలాలు లేవని ఆరోపించారు. కేవలం బీసీల ఓట్లు దండుకోవడానికి మాత్రమే బీసీలకు అనేక హామీలు ఇచ్చారని భావిస్తున్నామని,ఇప్పటికైనా బీసీ డిక్లరేషన్ హామీలను తూచా తప్పకుండా వంద శాతం అమలు చేయాలని డిమాండ్ చేసారు. లేనిపక్షంలో ఈ అంశాన్ని బిసి సమాజం ముందుకు తీసుకువెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ సీనియర్ న్యాయవాది కర్రె లచ్చన్నతుల మధుసూదన్,గజ్జెల్లి వెంకన్న, అశోక్ వేముల,కీర్తి బిక్షపతి,అంకం సతీష్ రామిళ్ళ నరేందర్ న్యాయవాది,ఆరెందుల రాజేశం రాగి రాజేష్,దగ్గురి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా వేదికగా పోస్టులు చేస్తున్న రత్నం సోమయ్యపై చర్యలు తీసుకోవాలి

**డాక్టర్ ప్రమోద్ కుమార్**




**బెల్లంపల్లి,ఆగస్టు23(సూర్య రేఖ)**బెల్లంపల్లి బస్తీలోని లిటిల్ స్టార్ ఆసుపత్రిపై చేస్తున్న నిరాధారమైన ఆరోపణలు అసత్య పోస్టులు సోషల్ మీడియా వేదికగా బట్వాన్పల్లి గ్రామానికి చెందిన రత్నం సోమయ్య చేస్తున్న విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ ప్రమోద్ కుమార్ శనివారం టేకుల బస్తీ బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. రెండు నెలల క్రితం ఆస్పత్రిని సదుద్దేశంతో ప్రారంభించి వైద్య సేవలను అందిస్తుండగా ఈ నెల 21వ తేదీన రత్నం సోమయ్య కుమార్తె ఆద్యను తీవ్రమైన జ్వరంతో తీసుకురావడం జరిగిందని అందులో భాగంగా రక్తపరీక్షలు నిర్వహించి టైఫాయిడ్ గా నిర్ధారణ కావడంతో వైద్య చికిత్సలను ప్రారంభించి సంబంధిత వైద్యానికి మూడు రోజులు కోర్స్ వాడాల్సి ఉంటుందని సూచించగా తాము ఇంటి వద్ద ఇంజక్షన్లు వేసుకుంటామని మెడిసిన్స్ ఇవ్వండని పేర్కొనగా నిరాకరించామని అందుకు అతను అసత్యఆరోపణలు చేస్తూ ఆసుపత్రి వైద్యులపై మరియు వైద్య సిబ్బందిపై నానాదుర్భాషలాడుతూ గొడవ చేశాడన్నారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు వచ్చేటప్పటికి రోగితో పాటు రోగి బంధువులు వెళ్లిపోవడం జరిగిందని తదనంతరం రత్నం సోమయ్య సోషల్ మీడియా వేదికగా పలు పోస్టులను చేస్తూ అసత్య ప్రచారాలను పూనుకొని ఆసుపత్రిని అప్రదిష్ట పాలు చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధితవిషయంలో కొంత మంది కుట్రలు పని ఆసుపత్రిని అప్రతిష్ట పాలు చేసేందుకు పూనుకున్నారని ఆరోపించారు. ఈ విషయంలో పోలీసులు విచారణ జరిపి దోషులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తిచేశారు.

## సిపిఎస్ రద్దు కోరుతూ తహసీల్దార్ కు వినతి పత్రం అందించిన తపస్ సంఘ నాయకులు



**మాసాయిపేట,ఆగస్టు23(సూర్యరేఖ)** మాసాయిపేట మండల తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ జ్ఞానజోతికి వినతిపత్రం అందించారు. ఉపాధ్యాయుల పదవీ విరమణ విశ్రాంత జీవితంపై ప్రభావం చూపించే సిపీయస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసి ఎన్నికల మేని ఫెస్టోలో ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని,తపస్ రాష్ట్ర పిలుపు మేరకు నల్ల బ్యాచ్ లు ధరించి నిరసనా చేసారు. ఈ కార్యక్రమంలో తపస్ సీనియర్ నాయకులు,దుభాషి భాస్కర్,రంగారెడ్డి,జిల్లా నాయకురాలు స్వప్నశ్రీ మండల శాఖ అధ్యక్షులు కార్యదర్శులు భద్రయ్య,ఝాన్సీ ఉపాధ్యక్షులు,నాగరాజు శర్మ సంఘ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాన్ షాప్ లపై పోలీసుల మెరుపు దాడి.



**కామారెడ్డి,ఆగస్టు23(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో శనివారం పాన్ షాపులపై పలు దుకాణాలపై పోలీసులు మెరుపు దాడులు చేశారు. యువకులను లక్ష్యంగా చేసుకొని ఒక్క గుట్కా అలవాటు చేసి అధిక సొమ్మును అర్జిస్తున్నారన్న సమాచారంతో కామారెడ్డి పట్టణ సిఐ నరహరి పలు దుకాణాలపై మెరుపు దాడులు చేశారు. పట్టణంలోని ఎంఎం.పాన్ షాప్‌లో గుట్కాలు,హూఖ పరికరాలు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. సల్మాన్ ఖాన్ ఇబ్రహీం ఖాన్ ఇంటి యజమాని జాకీర్ హుస్సేన్ లపై కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు. పట్టుబడిన గుట్కా విలువ ఒక్క లక్ష 300 రూపాయలు ఉందని సీఐ తెలిపారు గత కొద్ది రోజులుగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో విచ్చలవిడిగా గుట్కా అమ్మకాలు జరుగుతున్నాయి. నిజామాబాద్ నుండి గుట్టు చప్పుడు కాకుండా జిల్లా కేంద్రానికి తీసుకొచ్చి గుట్కా విక్రయాలు చేస్తున్నారు.

## విలువలతో కూడిన రాజకీయాలకు నిలువుటద్దం సురవరం సుధాకర్ రెడ్డి




**బెల్లంపల్లి,ఆగస్టు23 (సూర్యరేఖ)** సీపీఐ అగ్ర నాయకులు నల్లగొండ మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం పట్ల జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ తీవ్ర విచారం వ్యక్తంచేశారు. ఆయన మరణం తెలంగాణ రాజకీయాలకు కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని చెప్పారు. బెల్లంపల్లి ఎంసిపిఐయు పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ఆధ్వర్యంలో సిపిఐ మాజీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతికి సంతాపాన్ని తెలియజేస్తూ, ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి,నినాదాలు చేస్తూ ఘనమైన నివాళులు అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ...సురవరం సుధాకర్ రెడ్డి తన జీవితాన్ని ప్రజల కోసం పేదల అభ్యున్నతి కోసం అంకితం చేశారు. నల్లగొండ పార్లమెంటు సభ్యుడిగా ఆయన అందించిన సేవలు అపారమైనవని తెలిపారు. విలువలతో కూడిన రాజకీయాలకు ఆయన నిలువుటద్దమని వెల్లడించారు. ఆయన పోరాట స్పూర్తి నిబద్ధత అందరికీ స్పూర్తిదాయకమని చెప్పారు. వారి కుటుంబానికి,మిత్రులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సురవరం సుధాకర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. 1942 మార్చి 25న మహబూబ్ నగర్ జిల్లాలోని కొండ్రావ్పల్లి గ్రామంలో జన్మించారని, ఆయన తండ్రి ఎస్.వెంకట్రామి రెడ్డి స్వాతంత్ర్య సమరయోధుడని,తెలంగాణ రైతాంగ పోరాటంలో చురుకైన పాత్ర పోషించారని,సుధాకర్ రెడ్డి కర్నూలు మున్సిపల్ హైస్కూల్,కోల్స్ మెమోరియల్ స్కూల్లలో చదివి 1964-65 ఉస్మానియా కాలేజీ,కర్నూలు నుండి బి.ఏ పూర్తి చేసి,అనంతరం (హిస్టరీ) 1967లో ఉస్మాని యాయూనివర్సిటీ లాకాలేజీ నుండి ఎల్ఎల్బీ డిగ్రీ పొంది,బీవీ విజయలక్ష్మిని పెళ్లి చేసుకున్నారని,ఆమె ప్రస్తుతం పార్టీలోపని చేస్తున్నారని వీరికి ఇద్దరు కుమారులున్నారని,విద్యార్థి ఉద్యమ నాయకుడుగా 15సంవత్సరాల వయసులోనే సురవరం విద్యార్థుల సమస్యలపై ఉద్యమం ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, సతీష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు..

# కన్నాల ఎర్రగుంట చెరువు యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలి

**బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కి వినతి పత్రం..**
**రైతు,కార్మిక సంఘాలనాయకులు**

**బెల్లంపల్లి,ఆగస్టు23(సూర్యరేఖ)** బెల్లంపల్లి మండలం,కన్నాల గ్రామ ఎర్రగుంటచెరువు కు గండి కొట్టిన తిరుమల వెంచర్ రియల్ ఎస్టేట్ యజమాన్యంపై బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.బెల్లంపల్లి మండలం,కన్నల, గ్రామపంచాయతీ,పరిధిలో దాదాపు 6దశాబ్దాలకు పూర్వం నుండి ఎర్ర చెరువు ఉంది.ఈ చెరువు కింద దాదాపు 50,60,ఎకరాలకు పైగా పొలాలు ఉండేటివి, మత్స్యకారులు చేపలు పెంచుకొని ఉపాధి పొందేవారు మేతకు వెళ్లిన పశువులు మేకలకు నీరు, పచ్చిక గడ్డి ఉండేది.భూగర్భ జలాలు పెరగడానికి దోహదపడేది.ఇంతే కాకుండా ఈ చెరువు కట్ట వెంట 20,30 సంవత్సరాల తాటి చెట్లు ఉండి కళ్ళు తీసి అమ్ముకునే గీత కార్మికులకు ఉపాధినిచ్చేవి ఈ చెట్లను కూకటి వేళ్ళతో పీకేశారు.ఇటువంటి చెరువును రియల్ ఎస్టేట్ యజమాన్యం 2020. 2021కరోనా కాలాన్ని ఆసరా చేసుకుని మత్తడిని జే.సి.బిలు పెట్టి కూల్చి గండి కొట్టడమే కాకుండా,చెరువు కట్టను పూర్తిగా ధ్వంసం చేసి భూమిని కబ్జా చేశారు.మచ్చకారులు,గీత కార్మికులు గ్రామ రైతులు,రెవెన్యూ ఇరిగేషన్ సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు స్పందించలేదు. ధ్వంసమైన చెరువును పరిశీలించిన దాఖలాలు లేవు సోమవారం రైతు ప్రజా సంఘాల ఫిర్యాదు,మాజీ సర్పంచ్ గ్రామ ప్రజల ఫిర్యాదు మేరకు,కలెక్టర్ ఆదేశాలు,బెల్లంపల్లి సబ్ కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలనతో యంత్రాంగం కదిలి గత నాలుగు రోజులుగా సర్వే జరుపుతున్నారు.ఇంటి దొంగను ఈశ్వరుడు పట్టుకోలేడుఅన్నట్టు,ఈ చెరువు భవిష్యత్తు సర్వే అధికారులు,ఇరిగేషన్ అధికారుల పై ఆధారపడి ఎర్రగుంట చెరువు భూమి 11 ఎకరాలు సర్వేనెంబర్ 45లోనే చూపించి చెరువులకు నీరు వచ్చే కెనాల్ కాలువ మాత్రం వేరే సర్వే నంబర్ నుండి దాని పరిగణలోకి తీసుకోకుండా పని కాని చేశాం అనే విధంగా సర్వే కార్యక్రమం కొనసాగుతున్నది. దీనివల్ల భవిష్యత్తులో ఎర్రగుంట చెరువుకు కబ్జా ప్రమాదం పొంచి ఉంది.ఏకంగా డి.ఎం.ఎఫ్.టీ. నిధులతో ఈ వెంచర్ కు రోడ్డు కూడా వేయించారు.ఈ వెంచర్ ఈ చెరువు విషయంలో మాట్లాడిన అందరిని డబ్బులతో ప్రాలోభ పెట్టికొనేశారు.గత నాలుగు సంవత్సరాలుగా సంబంధిత అధికారులకు కూడా ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం వారు కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు లొంగిపోయారని అందుకే ఎన్ని ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడం లేదు.కావున ఎర్ర చెరువు మత్తడి ధ్వంసం,కట్ట ధ్వంసం, భూమి కబ్జా విషయాలపై సమగ్ర విచారణ జరిపి చెరువు ధ్వంసనికి,చెరువు భూమి కబ్జాకు పాల్పడుతున్న వారిపై,వారికి సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా రైతు–కార్మిక సంఘాల ఐక్యవేదిక సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తున్నారు.లేనిపక్షంలో చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాలకు సంబంధిత అధికారులు పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని తెలియజేశారు.వినతి పత్రం స్వీకరించిన సబ్ కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశిస్తామని,సర్వే వివరాలు పర్యవేక్షిస్తామని,పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు మణి రామ్ సింగ్,రాష్ట్ర నాయకులు చాంద్ పాష,గోగర్ల శంకర్,శంకర్,రాష్ట్ర కార్యదర్శి అంబాల మహేందర్,రాష్ట్ర నాయకుల గోడిసెల లక్ష్మి, దుగుట రాజకుమార్,రాష్ట్ర కమిటీ సభ్యులు, చొప్పదండి తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.



# యూరియా కోసం... తిప్పలు పడుతున్న రైతన్నలు







**యూరియా లేక మూగబోయిన సొసైటీలు..**
**రేపు,మాపు వస్తుందని చెప్తున్నా అధికారులు..**

**కొల్చారం,ఆగస్టు23(సూర్యరేఖ)** మెదక్ జిల్లాలో కొల్చారం మండలం అంటే..వరి పంటలు పండించడంలో కొల్చారం మండలానికి పెట్టిన పేరు..కానీ పంటలు వేసి నెల రోజులు గడుస్తున్నప్పటికీ..కలుపు కలిసి యూరియా చల్లుదామంటే..ఆఖరికి అప్పు పుడుతుంది కానీ.. యూరియా బస్తా దొరకడం లేదు..ఇది అధికారుల నిర్లక్ష్యమా.?ప్రభుత్వ నిర్లక్ష్యమా.?అని రైతులు ఆరోపిస్తున్నారు.వరి పంటలు కోస్తే ఒక సొసైటీ సెంటర్ నుండి సుమారు 100 నుంచి 150 లారీల వరకు వరి ధాన్యాన్ని పండించే రైతులు కొల్చారం మండలంలోని ఎవరి దగ్గరికి వెళ్లిన పదివేల రూపాయల అప్పు దొరుకుతుంది. కానీ వరి పంటకు మందు చల్లుదామంటే యూరియా సంచి దొరకడం లేదని,కొల్చారం మండలం చెందిన వివిధ గ్రామాల రైతులు బోరున విలిపిస్తున్నారు.మా మండలానికి యూరియా వచ్చే విధంగా చూడాలని అధికారులను వేడుకుంటున్నారు.

**-యూరియా లేక మూగబోయిన సొసైటీలు...**

కొల్చారం మండలంలో యూరియా మందు లేక పోతంశెట్టిపల్లి,చిన్న ఘనాపూర్ రంగంపేట్ కొంగోడు, వరిగుంతం సొసైటీలు మూగబోయాయి. యూరియా మందు ఏక్షణాన వస్తుందో అని రైతులు పొలాల వద్దకు వెళ్లకుండా సొసైటీల వద్ద మందు సంచుల కోసం ఎదురుచూస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు అధికారులు స్పందించి మండలంలో యూరియా కొరత తీర్చాలని వివిధ గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు.

**-రేపు,మాపు వస్తుందని చెప్తున్న అధికారులు..**

యూరియా మందు కోసం రైతులు అధికారుల దగ్గరికి వెళ్లి అడుగుతే రేపు,మాపు వస్తుందని అధికారులు చెప్తున్నారని వివిధ గ్రామాల రైతులు తెలిపారు.ఒకవైపు జిల్లా అధికారులు యూరియా మందు వల్ల రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా అధికారులు చెబుతున్నారు. మండల అధికారులు మాత్రం రేపు మాపు వస్తుందని రైతులకు చెప్పడం ఎంతవరకు సమంజసమని రైతులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రైతుల బాధలను పట్టించుకునే నాధుడు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.

**-కొల్చారం ఏవో వివరణ..**

కొల్చారం మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారిని శనివారం "సూర్యరేఖ"చరవాణి ద్వారా వివరణ కోసం ప్రయత్నించగా ఆమె అందుబాటులో లేరు..

## జెడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలకు రూ.5వేలు చెక్కు బహూకరణ..

**నారాయణపేట,ఆగస్టు22(సూర్యరేఖ)** శనివారం జెడ్.పి.హెచ్.ఎస్.కన్మ నూరు పాఠశాల యందు రాహుల్ రెడ్డి ఫౌండేషన్ ద్వార ఉమాదేవి ఫిజికల్ సైన్సెస్ కృష్ణ కుమార్ రెడ్డి దంపతులచే పాఠశాలో గతసంవత్సరం 10 వ,తరగతి విద్యార్థి పాలిటెక్నిక్ ప్రవేశపరీక్షలో మంచి ర్యాంకు సాధించి, మాసబ్ ట్యాంక్ పాలిటెక్నిక్ కళాశాల యందు సీటు సాధించిన సందర్భంగా స్పందనకు రూ5వేలు చెక్కును బహుకరించారు. తదుపరి వారిని శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఉమా దేవి,కృష్ణ కుమార్ రెడ్డి,లకు జడ్.పి.హెచ్. ఎస్. కన్మనూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల నారాయణ,ఉపాధ్యాయ బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపడం జరిగింది.




## సిర్పూర్ ఎమ్మెల్యేకు శాలువాతో సత్కరించిన బిజెపి నాయకురాలు నల్లుల సంగీత



**బెల్లంపల్లి,ఆగస్టు23(సూర్యరేఖ)** సిర్పూర్ కాగజ్ నగర్ బిజెపి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ గత నాగులు రోజులుగా పోడు భూముల సమస్య పరిష్కారం కోసం,జీవో నంబర్ 49ని శాశ్వతంగా రద్దు చేయాలని నిరవధిక సత్యాగ్రహ దీక్ష చేసి నిన్నటి రోజున విరమించిన సందర్భంగా వారి గృహంలో శాలువాతో సత్కరించి మర్యాద పూర్వకంగా కలవడం జరిగిందని బిజెపి నాయకురాలు నల్లుల సంగీత తెలిపారు.ఈ కార్యక్రమంలో.నల్లుల సంగీత,బీజేపీ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై మెదక్ టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి..

**ఐదుగురు అరెస్ట్, రూ 78,927 నగదు,5 సెల్ ఫోన్లు స్వాధీనం..**



**కొల్చారం,ఆగస్టు23(సూర్యరేఖ)**మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు శనివారం కొల్చారం మండలం ఎనగండ్ల గ్రామ పరిధిలోని కమ్మరి దాతత్రి పొలంలో కొందరు పేకాట ఆడుతున్నారనే సమాచారంతో మెదక్ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి నిర్వహించారు.ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను శేరి సంగమేస్ తండ్రి బాగయ్య,ఆకుల నరేష్ తండ్రి నర్సింలు, అజ్జిగల గోపాల్ తండ్రి గంగయ్య,కటికే మహేందర్ తండ్రి లక్ష్మణ్,అల్లే రమేష్ తండ్రి బాలరాజ్,లను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు.వారిని కొల్చారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి వారి వద్ద నుండి రూపాయలు రూ.78,927 నగదు,5 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు హెచ్చరించారు.

## కార్యనిర్వాణాధికారి (ఈ.ఓ)గా పదోన్నతి పొందిన పెద్దిగారి శ్రీకాంత్..


**దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ,దేవాదాయ శాఖ కమిషనర్ వెంకటరావు,ల చేతులమీదుగా ఉత్తర్వులు తీసుకున్న పెద్దిగారి శ్రీకాంత్**





**ఉప్పల్,ఆగస్టు23 (సూర్యరేఖ )** ఉప్పల్ ఎన్జీఆర్ఐ శ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న పెద్దిగారి శ్రీకాంత్ కు కార్యనిర్వాహణాధికారి (ఈ.వో) గా పదోన్నతి లభించింది. తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ,దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్ రావు,ల చేతుల మీదుగా కార్యనిర్వహణాధికారి (ఈ.ఓ)గా పదోన్నతి ఉత్తర్వు పత్రాన్ని పెద్దిగారి శ్రీకాంత్ తీసుకున్నారు. దేవాదాయ శాఖలో 23 సంవత్సరాల క్రితం చేరిన పెద్దిగారి శ్రీకాంత్ గత 18 సంవత్సరాలుగా ఎన్జిఆర్ఐ.శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో జూనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్నారు. కార్యనిర్వాహణాధి కారిగా పదోన్నతి పొందిన పెద్దిగారి శ్రీకాంత్,ను దేవాదాయ శాఖ అధికారులు సిబ్బంది అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు

# భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ కన్వీనర్ గా ఎల్లగోని ప్రకాష్ గౌడ్ ఎన్నిక





**ఉప్పల్,ఆగస్టు23(సూర్యరేఖ)** భాగ్యనగర్ గణేష్ ఉత్సవా సమితి ఉప్పల్ శాఖ ప్రస్తుత కన్వీనర్ అరటికాయల వంశీకృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సమావేశం నిర్వహించారు.సమావేశంలో ఎల్లగొని ప్రకాష్ గౌడ్,ని ఏకగ్రీవంగా ఉప్పల్ శాఖ కన్వీనర్ గా ఎన్నుకున్నారు.ఉప్పల్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవా సమితి ప్రతినిధులు మల్కాజ్గిరి పార్లమెంట్ కోకన్వీనర్ రెవెల్లి రాజు,ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ చల్ల ప్రభాకర్,ల సమక్షంలో ప్రకటించారు.ఈ సమావేశంలో ఉత్సవ సమితి పెద్దలు గొరిగే కృష్ణ,మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్,రావుల బాలకృష్ణగౌడ్,బొంగు రమేష్ గౌడ్,యు.బి.చారి ఉత్సవ సమితి ప్రతినిధులు,మార్నెని ఫణిందర్ రెడ్డిగారి దేవేందర్ రెడ్డి,బోరంపేట మురళికృష్ణ గొరిగే వెంకటేష్,వర్కల రాజేందర్ గౌడ్,తీగ విట్టల్ రావు,దువ్వాల రమేష్, నామ శ్రావణ్,ఆకుల రాకేష్,ఈదులకంటి నవీన్ గౌడ్, ఆకుల రిషికేష్,గుండె పునేందర్,తలారి విజయ్, దాడి సునీల్,సప్పిడి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు వరంగా రాజీవ్ కళ్యాణ మండపం





**రూ.కోటి 27లక్షలతో సాగుతున్న పనులను పరిశీలించిన రజితపరమేశ్వర్ రెడ్డి,పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,ఆగస్టు 23 (సూర్యరేఖ)** ఉప్పల్ లోని దళితులకు త్వరలోనే రాజీవ్ కళ్యాణ మండపం అందుబాటులోకి రానుంది.హరిజన బస్తీలో రూ.కోటి 27 లక్షలతో రాజీవ్ కళ్యాణ మండపం నిర్మాణం పనులు వేగంగా సాగుతున్నాయి. కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి శనివారం మండప నిర్మాణ పనులను పరిశీలించారు.

పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మండప నిర్మాణాన్ని గతంలో రూ.42 లక్షలతో చేపట్టారు. ఇటీవల మరో రూ.85లక్షలతో పనులను చేపట్టగా వేగంగా సాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి.ఈ.వెన్నెల గౌడ్,ఏ.ఈ.రాజ్ కుమార్ బాకారం లక్ష్మణ్ ఏసూరి యాదగిరి లింగంపల్లి రామకృష్ణ ఆకారపు అరుణ్,ఈగ ఆంజనేయులు ముదిరాజ్ సల్లా ప్రభాకర్ రెడ్డి,గుండె అశోక్,తోకట నరేష్ తోకట నర్సింగ్,సిడి.వెంకటేష్,బకారం వెంకటేష్ తోకట రాజు బకారం అరుణ్,గుడిస్స రాజు ఒకాస్ నరేందర్,సీదు గుండె సాయి,గుండె పుణేందర్ మండల్ నాగరాజు,బోడిగ మల్లేష్ గౌడ్,బకారం మల్లికార్జున్,తోకట కన్నా గుండె సాయిలు ప్రేమ్,అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశివ శంకర మహామాయి దేవాలయంలో ఘనంగా మహా మాయిదేవి విశేషపూజలు,అన్న ప్రసాద వితరణ

**ఉప్పల్,ఆగస్టు23 (సూర్యరేఖ)** ఉప్పల్ లోని శ్రీశివ శంకర మహామాయి దేవాలయంలో శ్రావణ మాస అమావాస్య సందర్భంగా అమ్మవారి విశేష పూజలు,అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు ఉప్పొజి బలవంత చారి,బిక్షపతి,రాజగోపాలచారి,ప్రశాంత్, పవన్,చోల్లేటి పురుషోత్తంచారి బ్రహ్మచారి శ్రీనివాస్ శ్రీధర్ ప్రణవ్ రోహన్ పాలేర్ల గోపి సతీష్ రాజు శ్రీనివాస్ బజార్ జగనాథ్ గౌడ్ శ్రీనివాస్ కృష్ణ రెడ్డి,సాగర్,దాసోజు ప్రవీణ్ కృష్ణ రెడ్డి మామిల్ల బాలరాజ్,జగన్,యాపురం శ్రీనివాస్ గుండాల అనిల్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి,నర్సింహా చారి తీగ విట్టల్ రావు,నర్సింగ్ రావు,తురాయి దాస్ మహేష్ జగన్,బిక్షపతి,రామ్ ప్రకాష్,గోపి చారి



పసుపు నేటిరమేష్,వెంకటయ్య కుమార్ భాస్కర్ చారి,పాపయ్యగౌడ్,గురువయ్య గౌడ్,రాజు సందీప్ మహేష్ కుమార్,భవాని శంకర్,బింగి దశరత్ గౌడ్,మాడువు లక్ష్మణ్,సంతోష్ కుమార్ బంటి శ్రీను,శ్రీనివాస్ గౌడ్,గణేష్ గౌడ్,యది గౌడ్



వెంకటేష్,తదితర భక్తులు పాల్గొన్నారు.

# సి.పి.ఎస్.రద్దు చేస్తూ!ఓ.పి.ఎస్.విధానాన్ని ఉపాధ్యాయులకు అమలు పరచాలి..

**తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం..**

**నారాయణపేట,ఆగస్టు22 (సూర్యరేఖ)**తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జడ్.పి. హెచ్.ఎస్.కన్మనూర్ పాఠశాల ఆవరణలో శనివారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలపడం జరిగింది.మరికల్ తపస్ అధ్యక్షుడు సురేష్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సి.పి.ఎస్ రద్దు చేసి,ఓ.పి.ఎస్. అమలు చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.బాలనారాయణ ఉపాధ్యాయులు సుమత గోపాల్ రెడ్డి,చంద్రశేఖర య్య,వెంకట్ రెడ్డి,పవన్ కుమార్, హనుమంతు సుహాసిని శీను మల్లేష్



శివచరణ్, కళావతి,లు పాల్గొనడం జరిగింది.

## ఆలయంలో డ్రైడే కార్యక్రమం చేపట్టిన వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు...




**నిజాంపేట,ఆగస్టు23(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో శనివారం వినాయక ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయంలో నీటి తొట్టిలను శుభ్రం చేసి ఆలయంలోని చెత్తాచెదారాన్ని తొలగించారు. గ్రామంలో ఆలయాన్ని ప్రతివారం శుద్ధి చేసుకున్నట్లయితే భక్తితోపాటు గ్రామ అభివృద్ధికి తోడ్పడుతామన్నారు.ప్రతి ఒక్కరూ ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామాభివృద్ధికి మీ వంతు సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులువెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్,నాయిని లక్ష్మణ్, పంపరి శివకుమార్,కనకరాజు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ముళ్లపొదలు..




**నిజాంపేట,ఆగస్టు23(సూర్యరేఖ)**మండల కేంద్రంలో ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ముళ్ళపొదలు ఉండడం వల్ల ఎప్పుడు ఎలా ప్రమాదం సంభవిస్తుందో అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఈ పొదల వల్ల మూగజీవాలు గొర్రెలు వంటివి ట్రాన్స్ఫార్మర్ దగ్గరికి వెళ్లి విద్యుత్ షాక్ తగిలి చనిపోయే ప్రమాదం ఉంది.ఇకనైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ముళ్ళ పొదలను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కేంద్ర మంత్రి ప్రొ.ఎస్,పి సింగ్ బాఘేల్ ఘన స్వాగతం పలికిన ఎంపీ ఈటల రాజేంద్ర,దేవర శ్రీనివాస్,లు




**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు23 (సూర్యరేఖ)** మాసాబ్ ట్యాంక్ ప్రాంతంలో గా తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధకశాఖ అభివృద్ధి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి ప్రొ.ఎస్,పి సింగ్ బాఘేల్ ను మర్యాదపూర్వకంగా కలసిన ఎం.పి ఈటల రాజేంద్ర,బీజేపీ అనుబంధ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్,లు సాదరంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు మేడారం కృష్ణ,రాధాకృష్ణ వెంకటేష్ సాగర్,లు పాల్గొన్నారు.

## 26 మంది లబ్ధిదారులకు,ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు పంపిణీ..



**నారాయణపేట,ఆగస్టు23 (సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా శనివారం ధన్వాడ మండల కేంద్రంలో మొదటి విడత లో అదనంగ లబ్ధిదారులకు 26 మందికి ఇందిరమ్మ ఇళ్లకు మంజూరు పత్రాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు చిట్టెం మాధవరెడ్డి,గ్రామ పంచాయతీకార్యదర్శి కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొనడం జరిగింది.

# చిల్కానగర్ డివిజన్ ప్రశాంత్ నగర్ లో సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్




**సిసి రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి.. కార్పొరేటర్ బన్నాల**

**ఉప్పల్,ఆగస్టు23(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ ప్రశాంత్ నగర్ కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ శనివారం పరిశీలించారు. కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి ప్రశాంత్ నగర్ కాలనీలో రూ.18 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను పర్యవేక్షించారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ...సీసీ రోడ్డు నిర్మాణ సమయంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు పర్యవేక్షణ ఉండాలని,కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని కాలనీలో ఉండే ప్రజలకు నిర్మాణ సమయంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని,నాణ్యత ప్రమాణాలలో ఎటువంటి జాప్యం జరిగిన కఠిన చర్యలు తప్పవని అన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏ.ఈ.రాధిక వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి,కోకొండ జగన్,చేర్యాల శ్రీనివాస్ మాస శేఖర్, బాలకృష్ణగౌడ్ శ్యామ్ బీరప్ప గడ్డ బాలు,బంటిగౌడ్, ప్రశాంత్ నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు విజయ్ మోహన్ జి. ఎస్.కృష్ణస్వామి ముత్యంరెడ్డి సుబ్బారెడ్డి శాస్త్రి లక్ష్మీ భూమేష్,విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ రెసి డెన్షియల్ బాయ్స్ స్కూల్,ను తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు




**జమీర్ ఖాన్,ఎం.ఏ.మసూద్,లు**

**నారాయణపేట,ఆగస్టు 23(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా కేంద్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ బాయ్స్ స్కూల్,ను జిల్లా మైనారిటీ అధికారి ఎం.ఎ.రషీద్, విజలెన్స్ అధికారులు జమీర్ ఖాన్,ఎం.ఏ.మసూద్,లతో కలిసి రెసిడెన్టియల్ స్కూల్ ను తనిఖీ చేయడం జరిగింది. కిచెన్ స్టోర్ లోని ఆహార పదార్థాల సామాగ్రిని స్టాక్ రిజిస్టర్ను, ఫుడ్ క్వాలిటీ రిజిస్టర్ను,స్టూడెంట్ అటెండెన్స్ రిజిస్టర్ను కిచెన్ రూమ్,డైనింగ్ హాల్ డార్మెటరీ,క్లాస్ రూమ్స్,టాయిలెట్స్,స్టాఫ్ రిజిస్టర్లను పరిసరాలను పరిశీలించడం జరిగింది. అల్పాహార సమయంలో విద్యార్థులతో పాటుకూర్చొని అల్పాహారాన్ని భుజించడం జరిగింది.ఫుడ్ కమిటీ విద్యార్థులతో ఆహారనాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ఇదే విధంగా ఆహార నాణ్యత కొనసాగించాలని ప్రిన్సిపాల్ ఖాజా మెహబూబ్ వార్డెన్,లకు విజలెన్స్ అధికారులు సలహా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజలెన్స్ అధికారులు జమీర్ ఖాన్, ఎం.ఏ. మసూద్ తో తనకి నిర్వహించడం జరిగింది.

# వరి పిలుకలకు సివిఆర్ పద్ధతి ద్వారా ఎంతో మేలు

**రైతు రత్నగారి రాజేశ్వర్ రెడ్డి**

**నిజాంపేట,ఆగస్టు23(సూర్యరేఖ)**వరికి సివిఆర్ పద్ధతిలో స్ప్రే చేసినట్లయితే అధిక పిలకలు వస్తాయని తెగులను నివారించుకోవచ్చు అని నిజాంపేట మండలం కల్వకుంట గ్రామానికి చెందిన రైతు రత్నగారి రాజేశ్వర్ రెడ్డి అన్నారు. సివిఆర్ పద్ధతిలో 25 కిలోల లోపల మట్టి 25 కిలోల బయట మట్టి పావు కేజీ ఆముదం నూనె మట్టికి బాగా పట్టించాలి 2 కేజీల మొలకలు అలాగే 2 కేజీల మొలకలు వచ్చిన వడ్లను ఆఫ్ కేజీ కుక్కుడు కాయలను నానబెట్టి వీటన్నిటిని 200 లీటర్ల డ్రమ్ములో పోసి కర్ర సాయంతో కలుపుకొని వరి పంటకు స్ప్రే చేసినట్లయితే పిలకలు అధిక స్థాయిలో వస్తాయని తెగుళ్ళ నివారణ కూడా నివారించవచ్చున్నారు.మొదటి దఫాలలో జీవామృతం,రెండోసారి వేస్ట్ కంపోజ్ మూడోసారి సివిఆర్ పద్ధతిలో వరి పంటకు మట్టి ద్రవం స్ప్రే చేస్తున్నామని తెలిపారు.




## పేదలకు సీఎం సహాయనిది ఒక వరం..

**బెల్లంపల్లి లక్ష్మికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్**



**బెల్లంపల్లి,ఆగస్టు23(సూర్యరేఖ)** పేదలకు సీఎం సహాయనిధి ఒక వరం లాంటిదని ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి తెలిపారు. బెల్లంపల్లికి చెందిన లక్ష్మిఆరోగ్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆయన శనివారం అందజేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేస్తోందని తెలిపారు.పేదల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నట్లు వివరించారు.అంతేకాకుండా ప్రజలకు అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆలోచిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని ప్రతి ఒక్కరూ రాబోయే స్థానిక ఎలక్షన్లలో కాంగ్రెస్ నాయకులకు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పట్టణ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య,కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు


## రోడ్డుపై మురుగునీటి సమస్య పరిష్కరించాలని ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ధర్నా



**ఉప్పల్,ఆగస్టు 23 (సూర్యరేఖ)** ఉప్పల్ సర్కిల్ రామంతపూర్ కేసీఆర్ నగర్ నుండి నాగోల్ మెట్రో స్టేషన్ వెళ్లే అంతర్గత ప్రధాన రోడ్డుపైకి మురుగునీరు ప్రవహిస్తుందని పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ నాయకులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత మూడు నాలుగు నెలలుగా డంపింగ్ యార్డ్ నుండి మురుగు నీరు రోడ్డు పై ప్రవహిస్తున్నది,రోడ్డుపై వెళ్లే బాటసారిలు, వాహనదారులు ఈ సమస్యతో అనేక ఇబ్బందులు పడుతున్నారు.మురుగునీరు బట్టలపై పడి దుర్గంధపు వాసనతో ప్రజలు సతమతమవుతున్నారని పేర్కొన్నారు.ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉన్నది.అధికారులకు చెప్పినప్పటికీ సమస్య పరిష్కారం కావడం లేదని,ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.లేని పక్షంలో జిహెచ్ఎంసి ఆఫీస్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ నాయకులు ఎర్రం శ్రీనివాస్,కుమారస్వామి, జగన్మోహన్,వెంకట్ చారి,రాజు స్థానికులు పాల్గొన్నారు.

## రాఘవేంద్రనగర్ లో మిగిలిపోయిన రోడ్డును త్వరలోనే వేయిస్తాం..

**కార్పొరేటర్ శాంతిసాయిజన్ శేఖర్**



**ఉప్పల్,ఆగస్టు23(సూర్యరేఖ)** నాచారం డివిజన్ రాఘవేంద్రనగర్ లో దాదాపుగా సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తయ్యాయి. పోచమ్మగుడి నుండి అన్నపూర్ణకాలనీ పార్క్ రోడ్డు వరకు సిమెంట్ రోడ్డు వేయవలసి ఉన్నది. మిగిలిన రోడ్డును త్వరగా వేయించాలని కాలనీవాసులు శనివారం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ను వారి నివాసంలో కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ తప్పకుండా త్వరలోనే సిమెంట్ రోడ్డు వేయిస్తామని కార్పొరేటర్ హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో వై.యాదగిరి మారయ్య,అశోక్,ఎం.యాదగిరి పెంటయ్య ప్రభాకర్ రాజ్ కుమార్ లక్ష్మణ్,శ్రీనివాస్ చారీ ఎన్.యాదయ్య ఇలాపురం పరమేష్ పరశురాం నవీన్ రమేష్,తదితరులు పాల్గొన్నారు

## ప్రముఖ సంఘ సేవకుడు రాజేందర్ కుమార్ డెగన్ ఆకస్మిక మృతి..

**భారీగా తరలివచ్చిన ఆత్మీయులు,వివిధ పార్టీల నేతలు..**



**నాంపల్లి,హైద్రాబాద్, ఆగస్టు23(సూర్యరేఖ)** జియాగూడ ప్రాంతానికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు భారతీయ జనతా పార్టీ అనుబంధ ఎస్సీ మోర్చాగోల్కొండ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ కుమార్ డెగన్ శనివారం ఉదయం 7.30 గంటల ప్రాంతంలో గుండె పోటుతో మృతి చెందారు.రాజేందర్ కుమార్ డెగన్ మరణవార్తను విన్న వెంటనే శనివారం ఉదయం నుంచి జియాగూడలోని ఆయన స్వగృహానికి పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు కుల బస్తీ సంఘాల,వివిధ పార్టీల నేతలు అభిమానులు ప్రజాప్రతినిధులు తరలివచ్చి, ఆయన మృతదేహం మీద పుష్పగుచ్చం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు.రాజేందర్ కుమార్ డెగన్ కుటుంబ సభ్యులు బంధువు మిత్రులు,, అభిమానులు,, ఆత్మీయులు విషాదాంతో మునిగి పోయారు. రాజేందర్ కుమార్ డెగన్ మరణించినట్లు వార్త తెలియడంతో ఒక్కసారిగా జంట నగరం నుంచే గాక గ్రేటర్ హైదరాబాద్ పలు ప్రాంతాల నుండి బీజేపీ,బీజేపీ అనుబంధ నాయకులు ప్రతినిధులు భారీగా తరలివచ్చి ఆయన మృతదేహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివారం రాజేందర్ కుమార్ డెగన్ పార్థివ దేహానికి అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబీకులు తెలిపారు.జియాగూడ డివిజన్ కార్పొరేటర్ భోహిని దర్శన్ మాట్లాడుతూ..ఆయన మరణవార్త పార్టీతో పాటు పేద,మధ్య తరగతి వర్గాలకు ఎంతో తీరని నష్టానికి గురిచేసిందని,ఆయన ఆత్మకు శాంతిచేకూర్చాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు వారు చెప్పారు.

సూర్య



# మాదకద్రవ్యాల నిర్మూలనకై బాంబు స్క్వాడ్ ఆధ్వర్యంలో తనిఖీలు







**నిజాంపేట,ఆగస్టు23(సూర్యరేఖ)** మండల కేంద్రంలో శనివారం పలు దుకాణాలలో డాగ్ స్క్వాడ్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ..జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బాంబు స్క్వాడ్ విత్ డాగ్,తో సహా తనిఖీలు చేపట్టామన్నారు. గ్రామాలలో గంజాయి మాదకద్రవ్యాలు మత్తు పదార్థాల రవాణాను అరికట్టేందుకు తనిఖీలు నిర్వహించామన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మినట్లయితే అట్టివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్యాల నిర్మూలనకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మురళీధర్, కానిస్టేబుల్ అశోక్,రమేష్,బాంబు స్క్వాడ్ అధికారులు పాల్గొన్నారు.

# సిపిఎస్ రద్దు కోరుతూ తహసిల్దార్ కి వినతి పత్రం

**నిజాంపేట,ఆగస్టు23(సూర్యరేఖ)** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు,నిజాంపేట మండలంలోని వివిధ పాఠశాల ఉపాధ్యాయులు సిపిఎస్ రద్దు కోరుతూ నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతూ స్థానిక తహసిల్దార్ కు శనివారం వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తపస్ సంఘము ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని,నేటి ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా పాతపెన్షన్ పునరుద్ధరించాలని,కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలోనైనా సీపీఎస్ ఉద్యోగుల కష్టాలు తొలగిపోతాయన్నారు.సీపీఎస్ రద్దుచేసి పాతపెన్షన్ కల్పిస్తారనే ఉద్దేశంతో వేలాది మంది సీపీఎస్ ఉద్యోగ,ఉపాధ్యాయులు ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని నూతనంగా ఏర్పాటు చేయబడిన తెలంగాణ రాష్ట్రములో పాతపెన్షన్ అమలు చేస్తారా? లేక నూతన పెన్షన్ విధానంలోనే కొనసాగు తారా అంటూ అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం



ఒక లేఖ రాసింది.కానీ,అప్పటి ప్రభుత్వం నూతన పెన్షన్ విధానంలోనే తాము కొనసాగుతామంటూ పిఎస్ఆర్డీఎతో ఒప్పందం చేసుకుందని తెలంగాణలోని ఏ ఒక్క ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాన్ని కూడా సంప్రదించకుండానే తెలంగాణ సీపీఎస్ ఉద్యోగులు నూతన పెన్షన్ విధానంలోనే కొనసాగుతారంటూ 2014 ఆగస్ట్ 23 నజీవో ఎం.ఎస్ నెం.28 ఇచ్చి సీపీఎస్ ఉద్యోగులకు ఉరితాడు వేసింది అని,తెలంగాణ ఉద్యోగుల పాలిట శాపంగా మారిన జీవో నెం.28 రద్దుచేసి నేటి ప్రభుత్వం ఓపిఎస్ ను పునరుద్ధరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉమ్లానాయక్ రాజశేఖర్ మహేందర్ అరుణ సంగీత రవీందర్ రామ్మోహన్ శర్మ,తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే పిఎస్ఆర్ సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ప్రత్యేక పూజలు





**మంచిర్యాల,ఆగస్టు23(సూర్యరేఖ)** మంచిర్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆరోగ్యం కుదుటపడి త్వరగా కోలుకొని,ప్రజాసేవలో పునరఅంకితం కావాలని భగవంతుణ్ణి కోరుతూ చెన్నూరు పిసిసి సభ్యులు నూకల రమేష్ ఆధ్వర్యంలో మందమర్రి పట్టణంలోని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.గత నెల రోజులనుండి ఆరోగ్యం బాగాలేక హైదరాబాద్ లో చికిత్స పొంది అనారోగ్యంతో ప్రజల్లోకి రాలేకపోయారు.చికిత్స నిమిత్తం సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాక్షేత్రంలోకి తిరిగి వస్తున్న సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా చెన్నూరు పిసిసి సభ్యులు నూకల రమేష్ మాట్లాడుతూ... మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో బడుగు బలహీన వర్గాలకు సేవా చేయాలని,నిండు నూరేండ్లు ఆరోగ్యంగా ఉండి ప్రజలకు సేవ చేయాలని,ఆ భగవంతుణ్ణి వేడుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎం.డి నయీం,జిల్లా ప్రధాన కార్యదర్శి రెవెల్లి శ్రీకాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిద్ధం జనార్ధన్,యువజన నాయకులు నడిగోట నరేందర్,కోప్పర్తి నవీన్,రంజిత్, అనిరుధ్,సుద్దాల విజయ్,బంగారి అశోక్,అక్బర్, ఉప్పులేటి సంతోష్ బొద్దుల సురేష్,చందు,నరేష్, శ్రీనివాస్, జుగేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకల్లో వడ్లకొండ కనుకయ్య గౌడ్ కు ఆత్మీయ సత్కారం..



**మందమర్రి,ఆగస్టు23(సూర్యరేఖ)** జిఆర్ మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ నిజామాబాద్ వారి 15వ వార్షికోత్సవం సందర్భంగా 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలలో భాగంగా జిఆర్ మెమోరీయల్ వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ చైర్మన్ నరేష్, సెక్రెటరీ శ్రీనివాస్ గుప్తాల చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం మాజీ ఉపాధ్యక్షులు,మందమర్రి పాత బస్టాండ్ వ్యాపార సంఘనికి విశేష సేవలందిస్తున్న వడ్లకొండ కనుకయ్యగౌడ్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నిజమాబాద్ మాజీ జెడ్పి చైర్మన్ విట్టల్ రావు,రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కే హుస్సేన్, రాష్ట్ర కోశాధికారి మాధవ రెడ్డి,జగిత్యాల జిల్లా సీనియర్ ఫోటోగ్రాఫర్ రామ్మోహన్,మంచిర్యాల జిల్లా అధ్యక్షులు అప్పసు రాము,ప్రధాన కార్యదర్శి పోతరవేణి శ్వాస తిరుపతి,కోశాధికారి ముక్కెర శ్రీనివాస్,మందమర్రి పట్టణ అధ్యక్షులు పసుల వెంకటస్వామి నస్పూర్ మండల అధ్యక్షులు అగ్గు సాగర్,నూనె సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్ రైల్వేస్టేషన్ లో తనిఖీలు చేపట్టిన డాగ్ స్క్వాడ్ బాంబు స్క్వాడ్..



**రామాయంపేట,ఆగస్టు23(సూర్యరేఖ)**రామాయంపేట మండల కేంద్రంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆర్టీసీ బస్ స్టేషన్ మరియు అక్కన్నపేట రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాలలో మార్కోటిక్ డాగ్ స్క్వాడ్,బాంబు స్క్వాడ్,రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రాజాగౌడ్ మరియు ఎస్సై బాలరాజ్ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈ తనిఖీల్లో ఎలాంటి అనుమానాస్పద మైన వస్తువులు ఎక్కడ కూడా లభించలేదన్నారు.ఈ ఆకస్మిక తనిఖీల ముఖ్యఉద్దేశం ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందించడంతో పాటు రాబోయే గణేష్ ఉత్సవాలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరపడం కోసమే ఈ తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ తనిఖీలలో డాగ్ స్క్వాడ్,బాంబు స్క్వాడ్ రామాయంపేట పోలీసులు పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రుల ఉత్సవాల భద్రతా చర్యలు..






**రామాయంపేట,ఆగస్టు23 (సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలో జరగబోయే వినాయక నవరాత్రుల ఉత్సవాలు విజయవంతంగా,భద్రతగా జరగడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.స్థానిక నిర్వాహకులు ప్రజలకు సూచిస్తూ, మండపాల వద్ద భద్రతా ఏర్పాట్లు, విద్యుత్ సదుపాయాలు,శానిటేషన్ చర్యలు సమగ్రంగా చేపట్టాలని పేర్కొన్నారు.అలాగే గణేశ్ విగ్రహాల వద్ద తాత్కాలిక విద్యుత్ కనెక్షన్లు సురక్షితంగా కల్పించాలని,ఎలాంటి ప్రమాదాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు.ఉత్సవాల్లో పాల్గొనే భక్తులు, నిర్వాహకులు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పోలీసు,మున్సిపల్ శాఖల సహకారంతో ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించాలని సూచించారు.తాహసిల్దార్ రజనీకుమారితోపాటు పోలీస్ శాఖ అధికారులు, విద్యుత్ అధికారులు,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# షణ్ముఖ కంపెనీ అవగాహన సద్ధసుకు భారీగా హాజరైన రైతులు





**అందోల్,ఆగస్టు23(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండల కేంద్రంలో షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ ఆర్ ఎస్ గార్డెన్ పంక్షన్ హాలులో రైతు అవగాహన సదస్సు నిర్వహించారు.సిడైమండ్ అనే సివిడ్ ప్రొడక్ట్స్‌ను నియోజీన్ అనే దోమ కొత్త ప్రొడక్ట్ ను ప్రారంభించటం జరిగింది.అన్ని రకముల పంటలపై వచ్చు చీడపీడపై అవగాహన సూచనలు సలహాలు ఇచ్చినారు.ఈ కార్యక్రమానికి వెయ్యి మంది రైతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో షణ్ముఖ కంపెనీ చైర్మన్ నందిగామ శ్రీనివాసరావు, మేనేజింగ్ డైరెక్టర్ హరీష్ బాబు సీనియర్ వైస్ ప్రెసిడెంట్,లు బాబురావు బిక్షమయ్య సంగారెడ్డి రీజినల్ మేనేజర్ రాజశేఖర్ మార్కెటింగ్ జనరల్ మేనేజర్ శశిధర్,అసిస్టెంట్ ఏరియా మేనేజర్ ఎండి బద్దెల్లి ఎస్.అశోక్, పీజీ అశోక్,మరియు డీలర్లు పాల్గొనడం జరిగింది. కార్యక్రమానికి భారీగా హాజరైన రైతులకు షణ్ముఖ కంపెనీ చైర్మన్ శ్రీనివాసరావు హృదయపూర్వ క ధన్యవాదాలు తెలిపారు

# మరికల్ మండలం రైతులకు యూరియా ఎరువుల కొరత లేదు










**రైతులు ఆందోళన చెంద వలసిన అవసరం లేదు..**

**మరికల్ మండల వ్యవసాయశాఖ అధికారి ముయిజుర్ రెహమాన్**

**నారాయణపేట,ఆగస్టు23(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో శనివారం మరికల్ రైతు వేదికలో వ్యవసాయశాఖ అధికారి విలేకరులతో మాట్లాడుతూ...2025 ఏప్రిల్ నుండి ఆగస్టు 23 వరకు మొత్తం1309 మెట్రిక్ టన్నులు అనగ సుమారు,29,000 బస్తాల యూ రియా రైతు లందరికీ పంపిణీ చేయబడింద ని,ఇది గత సంవత్సరం ఇదే సమయంలో ఇవ్వబడిన బస్తాలకంటే సుమారు34 శాతం ఎక్కువ(దాదాపు 10,000 బస్తాలు అదనంగా) రైతులు తమ పంట అవసరానికి సరి పడినంత మాత్రమే యూరియా తీసుకోవాలి. ఎక్కువగా తీసుకొని నిల్వ (స్టాక్)చేసి ఉంచడంవలన,ఇతర రైతులకు ఇబ్బందులు కలుగుతాయి,కనుక అలా చేయకూడదని,రోజువా రీగా కొత్తగయూరియా నిల్వలు మండలంలోని విక్రయ కేంద్రాలకు చేరు తున్నాయి. అందువల్ల యూరియా అందుబాటులో కొనసాగుతుంది.రైతు సోదరులు ఎవరూ బాధపడవద్దు,యూరియా సరిపడా నిల్వలు ఉన్నాయని,మరోసారి స్పష్టం చేస్తున్నామని వ్యవసాయ శాఖ అధికారి అన్నారు.

**నానో యూరియా..**

వ్యవసాయంలో విప్లవాత్మకంగా మార్పువస్తుందని, భారతీయ వ్యవసాయ రంగంలో నత్రజని ఎరువు ల ప్రాముఖ్యత అగ్రగామి మండల పెరుగుదలకు కీలక మని,అయితే సాంప్రదాయ యూరియా వాడడం వల్ల నేల,వాతావరణ కాలుష్యం, పొరపాటు అయిన పోషక ఖర్చులు వంటిసమస్య లు ఎదుర వుతున్నాయి.ఇలాంటి నేపథ్యంలో నానో టెక్నాలజీ ఆధారంగా అభివృద్ధి చేయబడిన నానో యూరియా ఒక విప్లవాత్మక పరిష్కారం.

**నానో యూరియా అంటే ఏమిటి..**

నానో యూరియా అనేది 20-50 నానో మీటర్ల పరిమాణంలో ఉన్ననైట్రో జన్ కణాల ద్రవరూపం ఇది సాంప్రదాయ యూరియా కంటే10,000 రేట్లు ఎక్కువ ఉపరితల వైశాల్యంకలిగి ఉండడం వలన తక్కువ మోతా దులోఎక్కువ నత్రజని అందిస్తుంది.దీనిని పిచికారి ద్వారామొక్కల్లో పంపిణీ చేసినప్పుడు,నత్రజని తక్కువగ వాడి ఎక్కువ ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు.

**వీటి వలన ఉపయోగాలు..ప్రయోజ నాలు**

ఒక ఎకరాకు500 మిల్లీ లీటర్ల నానో యూరియా వేయడం ద్వారా పంటకు కావలసిన నత్రజనిసమ ర్థవంతంగా అందిస్తుంది.మొక్కల ఆకు ద్వా రా కణాలు సులభంగా రవాణా అయ్యి శీఘ్రమైన శోషణకుకారణం అవుతాయి. సాంప్రదాయ యూరియాతో పోల్చితే లోతుగా నిలువ అయి పోవడం,లేదా వాయు రూపంలో తప్పిపోయిన నత్రజని తక్కువగా ఉంటుంది. దీనివలన పంటదిగుబడులు 10-20 శాతం లేదా ఎక్కువగ పెరుగుతాయని,పత్ర హరితం మెరుగుపడికి రణజన్య సంయోగ క్రియసామర్థ్యం పెరుగుతుం ది. పంట నాణ్యతలో,ఆకుల ఆరోగ్యంలో పండ్ల మెరుగు దలలో సహకరిస్తుంది. నేల,నీరు,గాలి, కాలుష్యాన్ని తగ్గించడంలో పర్యావరణహిత వ్యవ సాయానికి తోడుపడుతుంది. చీడ పీడలు,తెగుళ్ల వేగాన్ని తగ్గిస్తుంది.నిలువ, రవాణా సౌకర్యంతో రైతులకు సౌక ర్యవంతంగా ఉంటుంది.

**యూరియా ఎలా వాడాలి..**

పంట క్రియాశీల వృద్ధి దశలో మూడుసార్లు (30-35) రోజులలో లేదా మార్పిడి తర్వాత (20-25)రోజు లలో ఒక లీటర్ నీటిలో 2-4మిల్లీలీటర్ నానో యూరియా కలిపి పిచికారి చేయాలి,ఇది అన్ని పంటలకు,అన్ని రకాల నేలలకు వర్తిస్తుంది.

**పర్యావరణ ప్రాధాన్యత..**

నానో యూరియాలో ఉండే నైట్రో జన్ (నత్రజని) కణాలు చిన్న పరిమాణంతో ఉండి నేల నుంచి గాలి, నీటిలో పోషకాల లీచింగ్,ఉద్గారాలు తగ్గుతాయి. తద్వారా పర్యావరణ కాలుష్యం తగ్గి,వాతావరణ మార్పులపై ప్రభావం తక్కువవుతుంది.ఇది"క్లీన్ అండ్ గ్రీన్"వ్యవసాయ పద్ధతికి కీలక భాగమవుతుంది.నానోయూరి యావ్యవసాయ రంగంలో నూతన దశలో తీసుకొస్తుంది.తక్కువ నత్ర జని వాడకం,పెరిగిన దిగుబడి,పర్యావరణ రక్షణ,రైతుల ఆదాయ పెరుగుదలకు ఇది సహాయం చేస్తుంది.ఇది సాంకేతిక పర్యావరణ అనుకూలతతో సమగ్ర వ్యవసాయ అభివృద్ధికి దారి తీస్తుందని మరికల్ మండల వ్యవసాయ శాఖ అధికారి మొయిజుర్ (సూర్యరేఖ) దినపత్రిక జిల్లా రిపోర్టర్ తో ఇంటర్వ్యూలో మాట్లాడారు.

## కుటుంబ సమేతంగా మొక్కులు చెల్లించుకున్న

**మాజీ ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ సిద్ధన్న పాటిల్ దంపతులు..**





**అందోల్,ఆగస్టు23(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం నల్లంపల్లి గ్రామానికి చెందిన మాజీ డిసిఎంఎస్ చైర్మన్ సిద్దన్న పాటిల్ దంపతులు బర్దిపూర్ పీఠాధిపతి ఆశ్రమంలో మహారాజ్ ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది.అలాగే రాయికోడు మండల కేంద్రంలోని వీరభద్రేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి పూజారి దేవాదాయ వారు ఘన స్వాగతంతో స్వాగతం పలికారు. డీసీఎం ఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ చైర్మన్ సిద్దన్న పాటిల్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో పిల్లపాపలతో సుఖసంతోషాలతో ఉండాలని,ఈ ఏడాది బాగా పంటలు పండాలని కోరుకున్నామని తెలిపారు.

## సురవరం సుధాకర్ రెడ్డి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు..



**మందమర్రి,ఆగస్టు23(సూర్యరేఖ)** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి,మాజీ పార్లమెంట్ సభ్యులు అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించిన ప్రజా నాయకుడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందడం పార్టీకి తీరని లోటని సిపిఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గరాజు, ఏఐటీయూసీ బ్రాంచి జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్,లు అన్నారు.శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ), సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాపసభలో సురవరం సుధా కర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఒక గొప్ప మేధావిని పోరాట స్ఫూర్తిని ఇచ్చిన గొప్ప నాయకుడిని,నేడు దేశం కోల్పోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ,యూనియన్ నాయకులు బండారి రాజేశం,సివి రమణ రావు,సట్ల కొండయ్య, ఎండి రసూల్,జెట్టి మల్లయ్య రాజేష్ యాదవ్,ప్రేమ్ లాల్,ఆంటోని దినేష్,సదానందం తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై కేసీఆర్ పోరాటం పాలించింది..



**గున్నాల రంగారెడ్డి**

**నాంపల్లి, హైద్రాబాద్, ఆగస్టు23 (సూర్యరేఖ)** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుందని పార్టీ ఫిరాయించిన 10 మంది పార్టీ జంపింగ్ ఎమ్మెల్యేల పై కేసీఆర్ చేస్తున్న పోరాటానికి ఫలితం దక్కింది. బీ ఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం సీనియర్ నాయకులు గున్నాల రంగారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా గున్నాల రంగా రెడ్డి మాట్లాడుతూ. పార్టీ పిరాయింపు దారులకు సుప్రీం తీర్పు చెంపపెట్టని అన్నారు.ఈ దేశ ప్రజాస్వామ్య నిర్మాణం దురుద్దేశ పూరిత పద్ధతుల ద్వారా క్షీణించకుండా పార్టీ మారిన ఎమ్మెల్యేలపై కేసీఆర్ పోరాటం పాలించిందని అన్నారు. జంపింగ్ ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ తాజాగా నోటీసులు ఇచ్చారని, పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలలో నిన్న ఐదుగురికి నోటీసులు పంపించారని,నేడు మరో ఐదుగురికి సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ పార్టీ జంపింగ్ ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారన్నారు.స్పీకర్ నోటీసులతో జం పింగ్ ఎమ్మెల్యేలు తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరే ప్రసక్తి ఉండదని బావి స్తున్నాని అన్నారు.జంపింగ్ ఎమ్మెల్యేల పై అధినేత కేసీఆర్ తుది నిర్ణయం ఆధారపడి ఉంటుందనిగున్నాల రంగారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా శ్రావణ మాస చివరి రోజు ప్రత్యేక పూజలు







**రాజేంద్రనగర్,ఆగస్టు23(సూర్యరేఖ)** శ్రావణమాస చివరి రోజు సందర్భంగ బాబుల్ రెడ్డి నగర్ లోని వీరాంజనేయ స్వామి దేవాలయంలో శ్రావణ మాస ప్రత్యేక పూజలు నిర్వహించారు.అందులో భాగంగా భజన కార్యక్రమం చేసి శ్రావణమాసం చివరి రోజైన శనివారం ఉదయం 9గంటల నుండి మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వీరాంజనేయ స్వామి భక్త భజన మండలి సభ్యులు ఏర్పాటు చేశారు.అదేవిధంగా పోచమ్మ దేవాలయంలో ప్రతి అమావాస్యకు నిర్వహించే అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఈ మౌళి అమావాస్య సందర్భంగా పోచమ్మ దేవాలయంలో 22వ సారి పెద్ద ఎత్తున దాతల సహకారంతో అన్న ప్రసాద కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి దర్శనాన్ని కన్నులారా తిలకించారు.ఆనందంతో పరువశించి పోయారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి దేవాలయ కమిటీ నూతన అధ్యక్షులు సెంట్రింగ్ శంకర్, కింగిరి శంకర్,సోమ శ్రీనివాస్ గుప్తా,మల్లు పోతురాజు మల్లేష్ లక్ష్మణ్ కిష్టప్ప,బి.వెంకటేష్ వెంకటరమణ గుప్తా,జగన్, సురేష్, రామకృష్ణ, రమేష్ రెడ్డి,సాయిలు,ఆనంద్ కుమార్,బాయ్ కాడి అంజి,మొగిలి శివ,రాజ్ కుమార్,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఐఐఆర్ఆర్ డైరెక్టర్ ఆర్.ఎం సుందరంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వ్యవసాయ వర్సిటీ వీసీ






**రాజేంద్రనగర్,ఆగస్టు23(సూర్యరేఖ)** ఐఐఆర్ఆర్ డైరెక్టర్ ఆర్.ఎం.సుందరం నిండు నూరేళ్ళ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ విసి అల్దాస్ జానయ్య అన్నారు. సుందరం జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయనకు వీసీ అల్దాస్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## బెల్లంపల్లి హనుమన్ బస్తీ 33వ వార్డులో మంచినీటి కష్టాలు తీర్చిన







**మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పోలు ఉమాదేవి శ్రీనివాస్**

**బెల్లంపల్లి,ఆగస్టు23 (సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణ హనుమాన్ బస్తీ రాంనగర్ బ్రిడ్జిపై అశోక్ నగర్ రాంనగర్ నుండి వచ్చే మిషన్ భగీరథ వాటర్ పైపులు ఇటీవల కురిసిన బారివర్షాలకు వరద తాకిడికి పైపులు పగిలిపోయి హనుమాన్ బస్తీ33వ వార్డుకు మంచినీరు సప్లైలేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.ప్రజలు మాజీ కౌన్సిలర్ పోలు ఉమాదేవి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలు శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ తో మాట్లాడి రాంనగర్ బ్రిడ్జిపై పగిలిన పైపులను తొలగించి నూతన పైపులను వేయించి భగీరథ గంగ వాటర్ ను పునరుద్దించడం జరిగింది.పగిలిన పైపులు మరమ్మ త్తులు చేసి మంచినీటి సమస్యను తీర్చిన మాజీ కౌన్సిలర్ పోలు ఉమాదేవి శ్రీనివాస్ కి వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం సూపర్వైజర్ రాజారాంసింగ్,వాల్ ఆపరేటర్స్ శివ కిషోర్,శంకర్ మున్సిపల్ బోర్వెల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వివేకానంద విద్యాలయంలో అంతరిక్ష దినోత్సవం





**రామాయంపేట,ఆగస్టు23(సూర్యరేఖ)** రామాయంపేటలోని స్థానిక వివేకానంద విద్యాలయంలో జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా రూపొందించిన స్పేస్ సంబంధిత ప్రాజెక్టులు ప్రదర్శనలో ఉంచారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి ఏ.శ్రీనివాస్ ప్రాజెక్టులను పరిశీలించి విద్యార్థులతో చర్చించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన మినీ ప్లానిటోరియంను వీక్షించి విద్యార్థుల ప్రతిభను అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ప్రాజెక్టులు రూపొందించి విజయాలను సాధించాలని ఆయన సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.రామ్ కుమార్ మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం అంతరిక్ష దినోత్సవం సందర్భంగా నిర్వహించే వైజ్ఞానిక ప్రదర్శనలకు విద్యార్థులు,తల్లిదండ్రులు సమానంగా ఆసక్తి చూపుతున్నారని తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంప్రసాద్, రవికాంత్, జ్యోతిక, నీరజ,నిమిష,తదితరులు పాల్గొన్నారు.

## కోనాపూర్ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ..



**రామాయంపేట,ఆగస్టు23(సూర్యరేఖ)** కోనాపూర్ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ కార్యక్రమం జరిగింది.పాపయ్యగారి సంజీవరెడ్డికి రూ.28 వేల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు,లకు కృతజ్ఞతలు తెలిపారు.బడుగు బలహీన వర్గాలకు సీఎం సహాయనిధి ద్వారా ఆదుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు మామిడి సిద్ధిరాములు,గ్రామ అధ్యక్షులు గడ్డం సురేష్,పి.ఎస్.ఎస్ డైరెక్టర్ నందు మైపాల్ రెడ్డి, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిడి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ పునరుద్ధరించాలి..

**టిపియుఎస్ ఆధ్వర్యంలో తహాశీల్దార్ కు వినతిపత్రం..**



**కొల్చారం,ఆగస్టు23(సూర్యరేఖ)**టిపియుఎస్ మండల అధ్యక్షులు సిద్దు జిల్లా బాధ్యులు శ్రీధర్ రెడ్డి,రాజేశ్వర్,రాజు,ఆంజనేయులు తదితరులు సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ పునరుద్ధరించి ఉద్యోగ,ఉపాధ్యాయులందరికి వర్తింపచేయాలని కోరుతూ టిపియుఎస్ ఆధ్వర్యంలో తహాశీల్దార్ శ్రీనివాస్ చారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## వినాయక మండపాల వద్ద రక్తదాన శిబిరాలు నిర్వహించండి..

**మంచిర్యాల,ఆగస్టు23(సూర్యరేఖ)** మంచిర్యాల రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో వైద్యం పొందుతున్న తలసేమియా సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల కొరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న వినాయక మండపాల వద్ద యువజన సంఘాలతో భక్తులతో పలు సేవా సంస్థలతో రక్తదాన శిబిరాలు నిర్వహించి ప్రాణభిక్ష పెట్టాలని తలసేమియా వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మంచిర్యాల రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో 822 మంది రక్తం ఎక్కించుకుంటూ వైద్యం పొందుతున్నారని,బ్లడ్ బ్యాంకులో రక్త నిలువలు లేకుండా పోవడంతో వీరందరికీ రక్తం దొరకటం లేదని,ఈ వ్యాధిగ్రస్తులు రక్తం దొరకక మృత్యువాతతో పోరాడుతున్నారని,వీరందరికీ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు ఉచితంగా రక్తం ఎక్కించుకుంటూ వైద్యము చేస్తున్నారని తెలిపారు.అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలోని గర్భిణీ స్త్రీలకు,కిడ్నీ డయాలసిస్ పేషెంట్లకు,రక్తహీనత కలవారికి,అత్యవసర ఆపరేషన్లు చేసుకునే వారికి రక్తం అవసరం ఉన్న ప్రతి పేషెంట్ కు రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు మాత్రమే వీరందరికీ జిల్లా వ్యాప్తంగా రక్తం ఉచితంగా అందించే ఏకైక బ్లడ్ బ్యాంకు రెడ్ క్రాస్ సొసైటీ మాత్రమే అని స్పష్టం చేశారు.కావున వినాయక మండపాలు నిర్వహించే యువజన సంఘాలు,పలు స్వచ్ఛంద సేవా సంస్థల కమిటీ సభ్యులు రక్తదాన శిబిరాలు నిర్వహించి తలసేమియా వ్యాధిగ్రస్తులను ప్రభుత్వ హాస్పిటల్ లోని రోగులను ఆదుకోవాలని, తలసేమియా వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ తలసేమియా వ్యాధిగ్రస్తుల తరపున కోరారు.ఎవరైనా సంప్రదించాలనుకుంటే 9849643083 ఈ నంబరుకు కాల్ చేయాలని తెలిపారు.

## రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

**కలెక్టర్ కుమార్ దీపక్**

**బెల్లంపల్లి 100 పడకల ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్**





**బెల్లంపల్లి,ఆగస్టు23 (సూర్య రేఖ)** దవాఖానాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. శనివారం ఆయన బెల్లంపల్లిలోని 100 పడకల దవాఖానాను ఆకస్మికంగా తనిఖీ చేశారు.వార్డులను పరిశీలించి రోగులతో మాట్లాడారు. జ్వర పీడితుల కోసం ప్రత్యేక వార్డును ఏర్పాటు చేసి వైద్యం అందించాలని సూచించారు.ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను చూసించారు.

సూర్య
ఆదివారం 24 ఆగస్టు 2025

# పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి.. నలుగురు అరెస్ట్







**రాజేంద్రనగర్,ఆగస్టు23(సూర్యరేఖ)** మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడి చేశారు.పోలీసు స్టేషన్ పరిధిలో గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించారు.ఎస్ఓటి పోలీసులు మైలార్ దేవ్ పల్లి పోలీసులతో కలిసి సంయుక్తంగా దాడి చేశారు.ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో పేకాట ఆడుతున్నట్లుగా పోలీసులు గుర్తించారు.ఈ దాడులలో నాలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి వద్ద నుండి రూ.90 వేల నగదు,3 కార్లు,పేక ముక్కలను స్వాధీనం చేసుకుని నిందితులను పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు వెల్లడించారు. గేమింగ్ ఆక్ట్ ప్రకారం ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# సెప్టెంబర్13న రాజీమార్గం ద్వారా కేసుల పరిష్కరణ...

**పోక్సో చట్టం అధికారుల ద్వైమాసిక సమీక్షా సమావేశం..**

**ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు**



**నారాయణపేట,ఆగస్టు22(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర న్యాయసేవల అధికార సంస్థ,హైదరాబాద్ ఆదేశాలమేరకు ముందుగా పెండింగ్లో ఉన్నకేసులను పరిష్కరించేందుకు శనివారం కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. జరగబోయే జాతీయ లోక్ అదాలత్,ను ఉద్దేశింషి జిల్లాప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు మాట్లాడుతూ. సెప్టెంబర్13న శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించ బడునని న్యాయమూర్తులకు,పోలీస్ అధికారులకు ముందుగా పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరించాలని సూచించారు.ఈ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుంటే కేసులు త్వరగపరిష్కారమై సత్వర న్యాయం అందుతుందని, ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ,తమ కేసులను రాజమార్గం ద్వారా పరిష్కారం చేసుకోవాలి తెలిపారు.పరిష్కారం తగిన కేసులు యాక్సిడెంట్ కేసులు,కొట్టుకున్న కేసులు,చీటింగ్ కేసులు వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు,కరోనా సమయంలోని పెండింగ్‌లో ఉన్న కేసులు,డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు తెలిపారు.తదుపరి ఎగ్జిక్యూషన్ పిటిషన్ (ఈపి), క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు,సివిల్ కేసులు సైబర్ క్రైమ్స్,ఈపి కేసులను,ఎన్ఐ ఆక్ట్ పెండింగ్ పెండింగ్ కేసు లగురించి ఆరాదీశారు. తదుపరి తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల అధికార సంస్థ హైదరాబాద్ ఆదేశాల మేరకు పోక్సో చట్టం, 2012 అధికారులకు ద్వైమాసిక సమీక్షా సమావేశం జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు మాట్లాడుతూ.... "పోక్సో"అనేది సాధారణంగా లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టాన్ని సూచిస్తుంది.ఇది పిల్లల-స్నేహ పూర్వక భారతీయ చట్టం,ఇది పిల్లల లైంగిక వేధింపుల కేసులదర్యాప్తు విచారణ సమయంలో పోలీసు అధికారులు,ఇతర అధికారులకు నిర్దిష్ట పాత్రలు విధానాలను తప్పనిసరి చేస్తుంది.ఈ చట్టంలోని ముఖ్యమైన అంశాలు ఏమిటంటే, మహిళా పోలీసు అధికారులను ప్రశ్నించడానికి ఉపయోగించడం విశ్వసనీయ కుటుంబ సభ్యుల సమక్షంలో వాంగ్మూలాలను నమోదు చేయడం తరచుగా విరామం తీసుకోవడానికి అను మతించడం నిందితులతో సంబంధాలు లేకుండా చూసుకోవడం బాల బాధితులను దూకుడుగా ప్రశ్నించడాన్ని నిషేధించడం అన్నారు. పోక్సోచట్టం, 2012 కింద దాఖలైన కేసుల పెండింగ్, పురోగతిని పర్యవే క్షించడానికి,బాల బాధితురాలి సంరక్షణ,రక్షణ, పునరావాసం, దానికి సంబంధించిన ఇతర సమస్యల కోసం అన్ని వాటాదారులకు అవసరమైన సంబంధిత అధికారులకు అనగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి నారాయణపేట ప్రిన్సిపల్ మెజిస్ట్రేట్,జువెనైల్ జస్టిస్ బోర్డు,పబ్లిక్ ప్రాసిక్యూటర్లు,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్/ సభ్యుడు,జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ (డిసిపిఓ), స్పెషల్ జువెనైల్ పోలీస్ యూనిట్ (ఎస్.జె.పి.యు) ప్రతినిధి,భరోసా సఖి కేంద్రాల అధిపతులతో ద్వైమాసిక సమీక్షా సమావేశం ఏర్పాటు తగిన ఆదేశాలు జారీ చేసారు.ఈ సమావేశంలో న్యాయమూర్తులు బోయ శ్రీనివాసులు,సీనియర్ సివిల్ జడ్జి సెక్రటరీ డిఎల్ఎస్ఎ వింధ్య నాయక్,ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి బి. మనోజ్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ఆకుల బాలప్ప, స్పెషల్ జువెనైల్ పోలీస్ యూనిట్ (ఎస్.జె.పి.యు.) లింగయ్య కౌన్సెలర్-కమ్- కోఆర్డినేటర్,భరోసా సెంటర్ ప్రమీల,సెంటర్ అడ్మినిస్ట్రే టర్ సఖి సెంటర్ కవిత,పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# కార్మికులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి..

**ఏరియా జిఎం.జి.దేవేందర్**

**మందమర్రి,ఆగస్టు23(సూర్యరేఖ)** సింగరేణి ఆసుపత్రుల్లో కార్మికులకు,వారి కుటుంబ సభ్యులకు మెరుగైన,నాణ్యమైన వైద్య సేవలు అందినపుడే కార్మికులు మనశ్శాంతితో,రక్షణతో కూడిన విధులు నిర్వహిస్తారని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ అన్నారు.శనివారం ఏరియాలోని కేకే డిస్పెన్సరీలో జరిగిన ప్రశంసా పత్రాల పంపిణీ కార్యక్రమానికి జిఎం ముఖ్య అతిథిగా పాల్గొని ఆసుపత్రి సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ...గనుల్లో ఎంతో కష్టపడి పనిచేసి, అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చిన కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్యం అందినపుడే కార్మికుని జీవితం ఆనందమయం అవుతుందని అన్నారు.కార్మికుని రక్షణ కోసం,గని స్థాయిలో గని అధికారులు ఆరోగ్యం కోసం ఆసుపత్రుల్లో వైద్యులు అహర్నిశలు కృషి చేయాలన్నారు. ఆసుపత్రి సిబ్బంది అందరూ కష్టపడి పనిచేసి మంచిపేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. మందమర్రి ఏరియా కార్మికుల వైద్య సమాచారంతో కూడినసుమారు 40 వేల" ఓ " ఫారాలను హాస్పిటల్ యాజమాన్యం కంప్యూటర్ సిస్టమ్ లోనికి అప్లోడ్ చేసిన నక్క సుష్మ,స్టాఫ్ నర్స్(కాంట్రాక్ట్),నడిమెట్ల సాహిత్య (జనరల్ అసిస్టెంట్)లకు ప్రశంసాపత్రాలు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో డీజీఎం (సివిల్) రాము,సీనియర్ పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యామ్ సుందర్,మెడికల్ సూపరింటెండెంట్ నాగేశ్వర్ రావు, డాక్టర్ శైలజ, డాక్టర్ శ్రీజ,ఆసుపత్రి సిబ్బంది, పాల్గొన్నారు.



## కోటపల్లి మండలంలో కోడిపందాల స్థావరాలపై పోలీసుల దాడి..

**9 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**



**మంచిర్యాల,ఆగస్టు23(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం కొల్లూరు గ్రామంలోని గోదావరి పరివాహక ప్రాంతంలో జరుగుతున్న కోడిపందాలపై పోలీసులు శనివారం దాడి చేశారు.చెన్నూరు,మహారాష్ట్ర ప్రాంతాలవారు కూడా ఇందులో పాల్గొంటున్నారని ముందస్తు సమాచారం మేరకు కోటపల్లి ఎస్ఐ రాజేందర్ సిబ్బందితో కలసి దాడి చేపట్టారు.ఈ దాడిలో చమత్కారి శంకర్,పాలరపు సమ్మయ్య,గగ్గూరు తిరుపతి,రమేష్ మదనయ్య,గంట రవి,తుంగపిండి శ్రీకాంత్,ఆలం చిరంజీవి,పోలోజు సుధాకర్, సదయ్యలను అదుపులోకి తీసుకున్నారు.అయితే మరికొందరు అక్కడి నుంచి పారిపోయినట్లు సమాచారం.పోలీసులు వారి వద్ద నుంచి నాలుగు సెల్‌ఫోన్లు,రెండు కోళ్లు,రూ.5,400 నగదును స్వాధీనం చేసుకున్నారు.కోడిపందాలు వంటి చట్టవ్యతిరేక చర్యల్లో పాల్గొనేవారిపై ఎలాంటి ఉపశమనం ఉండదని,కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాజేందర్ హెచ్చరించారు.

## ఉచిత బస్సు పథకం మాకొద్దు..

**బాజా లలిత**



**కామారెడ్డి,ఆగస్టు23(సూర్యరేఖ)** ఉచిత బస్సు పథకం మాకొద్దు అంటూ మున్నూరు కాపు సంఘం మహిళా నాయకురాలు,భారత రాష్ట్ర సమితి జిల్లా నాయకురాలు బాజా లలిత శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆందోళన చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది.ఈ పథకం ద్వారా కోట్లాదిమంది మహిళలు ప్రయాణించారు. మహాలక్ష్మి పథకాన్ని రద్దు చేయాలని భారత రాష్ట్ర సమితి జిల్లా నాయకురాలు బాజా లలిత డిమాండ్ చేశారు.కామారెడ్డి బస్టాండు ముందు మహిళలతో కలిసి ధర్నా చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఉచిత పథకం వచ్చినప్పటినుండి మహిళలకు బస్సులో సీట్లు దొరకట్లేదని,దీంతో మహిళలు అవస్థల పాలు అవుతున్నారని ఆమె వాపోయారు.ఈ పథకంతో ప్రతిరోజు మహిళలు బస్సుల్లో ఇబ్బంది పడుతున్నారని,3 బస్సు పథకం ఎత్తివేసి ఆ డబ్బులతో విద్యార్థులకు వైద్యం కోసం ఖర్చు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను కోటీశ్వరులను చేస్తానని చెప్పి మహిళలను రోడ్డున పడేస్తున్నారని ఆమె ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫ్రీ బస్సు పథకాన్ని రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## బిజెపి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా



**కాసిపేట,ఆగస్టు23(సూర్యరేఖ)** జాతీయవాదమే స్ఫూర్తిగా బిజెపి ఆధ్వర్యంలో కాసిపేట మండలం,ధర్మారావుపేట్ గ్రామంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని చేపట్టారు.బీజేపీ తెలంగాణ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బెల్లంపల్లి నియోజకవర్గం,కాసిపేట మండలం ధర్మారావుపేట్ ఎంపీటీసీ పరిధిలో బీజేపీ మండల అధ్యక్షులు సూరం సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ధర్మారావుపేట్ నాయకులు ముత్యాల నవీన్ తో కలిసి శనివారం ఘర్ ఘర్ బీజేపీ - హర్ ఘర్ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి చేస్తున్న సేవలను కేంద్ర ప్రభుత్వ పథకాలను గూర్చి గ్రామ ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా సూరం సంపత్ మాట్లాడుతూ..గ్రామ సౌభాగ్యం బీజేపీతోనే సాధ్యపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి దేవనూర్ సంతోష్,బిజెపి నాయకులు రమేష్ కిరణ్ బూత్ కమిటీ సభ్యులు సాయి అక్షయ్ నరేష్ ప్రదీప్, సిద్దు అంజు తిరుపతి పృద్వి సందీప్ సతీష్ ఆదిరాం మహేష్,రవి కిరణ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# రిలీజ్ డేట్ ఫిక్స్.. 'బ్యూటీ' టీజర్ విడుదల

మంచి యూత్ ఫుల్ లవ్ స్టోరీకి, ఫాదర్ ఎమోషన్, మిడిల్ క్లాస్ టచ్ ఇస్తూ తీసిన సినిమా 'బ్యూటీ'. అంకిత్ కొయ్య, నీలఖి జంటగా నటించారు. జె.ఎస్.ఎస్.వర్ధన్.. మాటలు, దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని అడిదాల విజయపాల్ రెడ్డి, ఉమేష్ కుమార్ బన్సాల్ నిర్మించారు. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన పోస్టర్లు, గ్లింప్స్, పాటలు వచ్చాయి. తాజాగా ఈ మూవీ టీజర్‌ను విడుదల చేశారు. 'కూతురు అడిగింది కొనిచ్చేప్పుడు వచ్చే కిక్కు ఓ మధ్య తరగతి తండ్రికే తెలుస్తుంది.. తన కోసం కొంచెం కష్టపడాలి.. పడతాను' అనే ఎమోషనల్ డైలాగ్ ఈ మూవీ కథ ఏంటో చెప్పకనే చెప్పేస్తుంది. టీజర్‌లో విజయ్ బుల్గానిన్ సంగీతం అలరిస్తోంది. ఆయ్, మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం తదితర చిత్రాలతో ఆకట్టుకున్న అంకిత్.. 'బ్యూటీ' చిత్రంతో ఇప్పుడు ప్రేక్షకుల ముందుకొస్తున్నాడు. సెప్టెంబర్ 19న ఈ మూవీని గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు.

# సస్పెన్స్ థ్రిల్లర్ 'త్రిశెంకినీ'



ఎన్.బి.జె. ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మాత ఎన్.బిక్కునాథ్ నాయక్ నిర్మిస్తున్న సినిమా త్రిశెంకినీ. ఈ చిత్రంలో ప్రధాన పాత్రలో నటిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు రంజిత్ కుమార్. పలువురు నూతన నటీనటులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. శుక్రవారం మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా ఈ సినిమా టైటిల్ లాంచ్ కార్యక్రమం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ హాస్య నటుడు బాబు మోహన్ అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నటుడు బాబుమోహన్ మాట్లాడుతూ "మెగాస్టార్ బర్త్ డే సందర్భంగా త్రిశెంకినీ సినిమా టైటిల్ లాంచ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. మెగాస్టార్ చిరంజీవి అన్నగారి మీద దేవుడు ఎంత ఆశీర్వాదం చూపించాడో, అంతే ఈ సినిమా మీద, మీ మీద చూపించాలని కోరుతున్నా"అని అన్నారు. నిర్మాత ఎన్. బిక్కునాథ్ నాయక్ మాట్లాడుతూ సస్పెన్స్ థ్రిల్లర్ జానర్‌లో ఓ సరికొత్త మూవీ చేశామని తెలిపారు. నటుడు, దర్శకుడు రంజిత్ కుమార్ మాట్లాడుతూ "ఈ చిత్రంలో జై జై మెగాస్టార్ అనే పాట రూపొందించాం. ఆ పాట మెగాభిమానులు ఎవరైనా ఉపయోగించుకోవచ్చు. కాపీ రైట్ లేదు. మీ అందరి ఆశీర్వాదంతో మా సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా"అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా.రాజేంద్రతో పాటు చిత్ర బృందం పాల్గొంది.





# స్టార్ హీరోయిన్ కూతురు ఎంట్రీ.. ఘట్టమనేని జయకృష్ణతో ఫస్ట్ సినిమా!

ఘట్టమనేని కుటుంబం నుంచి మరో హీరోను లాంచ్ చేసేందుకు అంతా సిద్ధం అయినట్లు తెలుస్తోంది. ఇప్పటికే మహేశ్ బాబు పాన్ ఇండియా రేంజ్‌లో సత్తా చాటుతున్నారు. త్వరలో ఆయన సోదరుడు రమేశ్ బాబు కుమారుడు జయకృష్ణ చిత్ర పరిశ్రమలో ఎంట్రీ ఇచ్చేందుకు రెడీగా ఉన్నాడు. మహేశ్ కి అన్నయ్య అయిన రమేశ్ బాబు కూడా హీరోగా పలు చిత్రాలు చేశారు గానీ పెద్దగా నిలదొక్కుకోలేకపోయారు. తర్వాత వ్యాపారాలు చూసుకున్నారు. కొన్నేళ్ల క్రితం అనారోగ్య సమస్యలతో ఆయన చనిపోయారు. బాబాయ్‌గా జయకృష్ణను ఇండస్ట్రీకి పరిచయం చేసే బాధ్యతను మహేశ్ తీసుకున్నారు. ఘట్టమనేని వారసుడు జయకృష్ణకు జోడీగా బాలీవుడ్ హీరోయిన్ రవీనా టాండన్ కుమార్తె రషా టాండానీ టాలీవుడ్‌కు పరిచయం కానుందని వార్తలు వస్తున్నాయి. ఆమె ఇప్పటికే బాలీవుడ్‌లో ఆజాద్ అనే సినిమాలో నటించింది. – రషా తైక్వాండోలో బ్లాక్ బెల్ట్ పొందింది. సోషల్‌మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గానే ఉంటుంది. ఇప్పుడు వీరద్దరూ కలిసి సినిమా చేస్తున్నట్లు వార్తలు రావడంతో నెట్టింట వైరల్ అవుతుంది. 'ఆర్ఎక్స్ 100', 'మంగళవారం' సినిమాల ఫేమ్ దర్శకుడు అజయ్ భూపతిని దర్శకుడిగా తీసుకున్నారని సమాచారం. ఎమోషనల్ లవ్ స్టోరీతో జయకృష్ణను చిత్రపరిశ్రమకు పరిచయం చేయాలనే ఆలోచనతో అజయ్ భూపతి ఉన్నారని టాక్. మహేశ్ బాబుని లాంచ్ చేసిన నిర్మాత అశ్వనీదత్.. జయకృష్ణని కూడా ఒక నిర్మాతగా పరిచయం చేయబోతున్నారని ఇండస్ట్రీలో టాక్. ప్రస్తుతం అంతా ఫిక్స్ అయినప్పటికీ, త్వరలో ఈ విషయమై క్లారిటీ ఇస్తారు. ఇకపోతే మహేశ్.. రాజమౌళి సినిమా బిజీలో ఉన్నారు. ప్రస్తుతం షూటింగ్ కి విరామం ప్రకటించడంతో జయకృష్ణ లాంచింగ్ పనులు చూస్తున్నారట.

# భలే ఇరకాటం వచ్చిందోయ్



సెప్టెంబర్ 5 విడుదల కావాల్సిన మిరాయ్ వాయిదా పడటం ఖాయమేనని విశ్వసనీయ సమాచారం. ఇప్పటిదాకా ప్రమోషన్లు పూర్తి స్థాయిలో మొదలు పెట్టకపోవడం, ఫెడరేషన్ సమ్మె వల్ల బ్యాలన్స్ ఉన్న ముఖ్యమైన పనులు ఆగిపోవడం ఫైనల్ కట్ ని ఆలస్యం చేస్తున్నాయని ఇన్ సైడ్ టాక్. ఇప్పటికిప్పుడు అవన్నీ పూర్తి చేసుకుని పది రోజుల్లో సిద్ధం చేయడం జరగని పనని భావించడంతో వాయిదా వైపే మొగ్గు చూపుతున్నట్టు తెలిసింది. ఇది చూచాయగా తెలిసిన మరుక్షణం సోషల్ మీడియా స్టార్ మౌళి హీరోగా రూపొందిన లిటిల్ హార్ట్స్ సెప్టెంబర్ 5 వచ్చేందుకు రెడీ అవుతోందట. అనౌన్స్ మెంట్ ఏ నిమిషమైనా రావొచ్చు. ఇప్పుడు మిరాయ్ చేతిలో ఉన్నది సెప్టెంబర్ 12 ఒకటే. అక్కడేమో బెల్లంకొండ సాయిశ్రీనివాస్ కిష్కిందపురి ఉంది. దానితో కాంపిటేషన్ గురించి టెన్షన్ అక్కర్లేదు కానీ ముందైతే నిర్ణయం తీసుకుంటే వాళ్ళు వెనక్కు తగ్గడమో లేదా బయ్యర్లు థియేటర్ల సర్దుబాటు గురించి మాట్లాడుకోవడమో చేయొచ్చు. మాస్ జాతర ఎలాగూ వచ్చే సూచనలు లేవు కాబట్టి ఆ డేట్ సేఫ్ అవుతుంది. సెప్టెంబర్ 25 ఓజి ఉంటుంది. దానితో ఢీ కొట్టడం ఎంత మాత్రం సేఫ్ కాదు. అసలు మిరాయ్ నిర్మాత టిజి విశ్వ ప్రసాదే దానికి ఒప్పుకోరు. లేదంటే అక్టోబర్ కు వెళ్లడం తప్ప మిరాయ్ కు మరో ఆప్షన్ ఉండదు. ఇదో పెద్ద సస్పెన్స్ గా మారిపోయింది. హనుమాన్ తర్వాత చాలా గ్యాప్ తీసుకుని చేసిన సినిమా కావడంతో తేజ సజ్జకు మిరాయ్ సోలో రిలీజ్ చాలా కీలకం. హనుమాన్ టైంలో సంక్రాంతి సీజన్ కాబట్టి మహేష్ బాబు, నాగార్జున, వెంకటేష్ ను తట్టుకుని కంటెంట్ బలంతో గెలిచాడు. ప్రతిసారి పరిస్థితులు అంత సానుకూలంగా ఉండవు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,